THE ANDHRA PATRIKA-MADRAS.

స్వరపడుకు! స్వరపడుకు!
టామ్‌సాయర్ (మార్క్‌ట్వేన్) వెల 2-0-0
కాంచనద్వీపం (స్టీవెన్సన్) వెల 1-8-0
అనువాదం: నండూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

అమ్మకమునకు సిద్ధముగా నున్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంటెక్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం: నూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల-3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 31 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారం 2-5-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

318195

ఆంధ్రప్రాంతంలో ప్రాజెక్టుల ఖర్చు తగ్గించడానికి ప్రభుత్వాలోచన

గగనమార్గాన ప్రేలినవిమానం బీగంపేటవద్ద సంఘటన

నికింద రాబాదు, మే 1: బీగంపేటలోని వైమానికదళ సంబంధి చెందిన ఒక విమానం ఇవాళ ఉదయం నడి ఆకాశంలో రామ్మని ప్రేలి, బద్దలై, రివ్వున వెళ్లి నికింద రాబాదు సిన్నాలో కూలిపడిపోయింది. విమానం ముక్కముక్కలుగా విరిగి తుక్కు ఇనుము రాశిగా కుప్పబడింది. దైవవశాత్తూ అందులో విమాన సారథి ఒక్కడే ఉన్నాడు. అతడెలాగో తప్పి బయట పడ్డాడు. కాని, గాయాలు బలంగా తగిలాయి. అతన్ని వెంటనే మిలిటరీ ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

ఢిల్లీ సమీపంలో ఘోర మైన విమాన ప్రమాదం

ఇసుక దుమారంలో చిక్కుకొని కూలినందున 9 మంది దుర్మరణం

ఢిల్లీ, ఏప్రిల్ 30: నేటి సాయంకాలము ఢిల్లీవద్దనున్న పెల్లింగ్‌డను విమానాశ్రయంలో పెద్ద ఇసుక దుమారం పైకి లేచింది. ఆదుమారంలో దక్కను ఎయిర్ వేస్ కంపెనీవారి డకోటా విమానం చిక్కుకొని ప్రమాదముపాలై విమానాశ్రయానికి 10 ఫర్లాంగుల దూరాన ఒక పొలంలో క్రిందకు కూలిపోయి ధ్వంసమైంది. అందులోవున్న 9 మంది మరణించారు.

ఈ విమానంలో ప్రయాణీకులు 5 గురున్నూ విమానం నడిపించే వైమానికోద్యోగులు 4 గురున్నూ మొత్తం 9 మంది ఉన్నారు. విమానం క్రిందపడి ధ్వంసంకాగానే వెంటనే మరణించారు. 8 మంది అస్పత్రిలో మరణించారు. ఈ విమానము మద్రాసునుంచి, ఈదయం బయలుదేరి సాయంకాలానికి ఢిల్లీ చేరింది. ప్రయాణీకులలో ఈ క్రిందివారు మరణించారు.

(1) ఆర్. రామకృష్ణ (చెంగుడూరు నుంచి ఢిల్లీకి ప్రయాణిస్తున్నారు.) (2) టి. యస్. రామనాథన్‌గారు (3) ఆడెల్ గారు (4) రాఘవన్‌గారు (5) మిస్ బెట్టీఫుల్ప్ (వీరందరు మద్రాసునుంచి ఢిల్లీకి వస్తున్నారు.)

వైమానికులలో ఈ క్రిందివారు కలరు.

(1) కాప్టెను పీ. కాంగారు (పైలటు) (2) రత్నీ (భద్రత ఆఫీసరు) (3) యస్. యస్. మూర్తి (రేడియో ఆఫీసరు) (4) ఉపచారిక మిస్. ఫ్రెంచి.

రామకృష్ణరావుగారు మైసూరు ప్రభుత్వపు పరిశ్రమలశాఖ డైరెక్టరు. రాఘవన్‌గారు తిరువాంకూరు కొచ్చిను ప్రభుత్వపు ఆహారశాఖ కార్యదర్శి. ఢిల్లీలో గాలి దుమారంగా ఉండడంచేత ఈ విమానాన్ని నాగపూరునుంచి అగ్రాపైపుకు మళ్లవలెనని ఉత్తర్వు చేయబడెను. అగ్రానుంచి పాలం క్రమ 6.30 గం. కు బయలు దేరిచేసి 7.30 గం. కు ఢిల్లీ చేరింది. అప్పుడే అది ధ్వంసమైంది. ఆ వార్త తెలియగానే అధికారులు అక్కడికి అతివేగంగా వెళ్లిచూచారు. విమానం విరిగి 400 మీ॥ x॥ ప్రదేశంలో చెల్లాచెదరైఉంటే అస్పత్రికి చేర్చబడ్డారు. అందులో యిద్దరు అస్పత్రిలో చేర్చబడినవెంటనే మరణించారు. మూడవవారు మరణించారు. కొలది గంటలతర్వాత మరణించారు.

విమానాశ్రయంవద్ద చెలరేగిన యిసుకదుమారం ఢిల్లీ నగరమంతటను 4 గంటలసేపు విజృంభించింది. విమానాశ్రయానికి కొలది ఫర్లాంగులదూరంలో పహాడ్‌గంజ్ అస్పత్రికి యూనిఫాం ధరించి యాయి. ఈ విమాన విధ్వంసమునకు విమానప్రమాద విచారణ [illegible] ఇండియా ప్రభుత్వ [illegible] అధికారిత్యా చెప్పింది.

[illegible] ఉత్తర్వు

[illegible] ఢిల్లీ విమానాశ్రయంలో [illegible] విధ్వంసం గురించి [illegible] విచారణాధికారుల ద్వారా [illegible] జరుగవలసి యున్నదని [illegible] ఉత్తర్వు చేసి [illegible] గూడుచున్నది. ఈ న్యాయ [illegible] కి ఒక ప్రముఖ న్యాయ [illegible] గా నియమింపబడు [illegible]

తూర్పుజర్మనీలో ఫ్రెంచి విమాన విధ్వంసం

రష్యన్ సైనికాధికారులవివరణ

పారిస్, ఏప్రిల్ 30: అంతర్జాతీయ విమానయానానికి నిర్ణయించబడిన మార్గములో వెళ్ళకుండా పొడిదోవపట్టటం ఒకటి, క్రిందికి దిగిరమ్మన్నప్పుడుదిగక పోవటం ఒకటి ఈ రెండు కారణాల వల్ల రష్యన్ వైమానికులు నిన్న ఫ్రెంచి విమానంమీద కాల్పులు జరపవలసి వచ్చిందని తూర్పుజర్మనీలోని రష్యన్ సైనికాధికారులు ప్రకటించారు. కాని ఏర్ ఫ్రాన్స్ కంపెనీ కార్యాలయాధికారులు ఈవేళ రష్యన్ ఈ ఆరోపణలలో యథార్థం ఎంతమాత్రం లేదని స్పష్టపరిచారు. తమ విమాన సిబ్బంది ఇచ్చిన సాక్ష్యాలన్నిటి బట్టి ఏమి, విమానానాలోంచి వారు పంపుతూ వచ్చిన రేడియో సందేశాలవల్ల ఏమి, అంతర్జాతీయ సందేశాలవలఏమి, అంతర్జాతీయ ప్రయాణ నిబంధనలను తమ సిబ్బంది ఏమాత్రం అతిక్రమించలేదని ఋజువు అవుతున్నదనీ, రష్యన్లు ఫ్రెంచి విమానాన్ని క్రిందికి దిగిరమ్మని కొజ్జచేశారనే మాటలూడా అబద్ధమేననీ వారు పేర్కొన్నారు. నిన్న గాయపడిన 8 గురు ప్రయాణీకులలో ఇద్దరు పూర్తిగా కోలుకున్నారు. ఒక ప్రయాణీకుడుమాత్రం ఇంకా ప్రమాదస్థితిలోనే వున్నాడు.

హైదరాబాదు, మే 1: దక్షిణ రైల్వే రిటైర్డు చీఫ్ ఆకౌంట్సు ఆఫీసరు పి. రామస్వామిగారు హైదరాబాదుకు ఆర్థిక సలహాదారుగా నియమింపబడినట్లు వేరు అధికారరీత్యా తెలిసింది.

అనంతపురం, కడప జిల్లాలలో నీటి వసరుల నిర్మాణ వ్యయ కర్తవం

కమ్యూనిస్టులపై కుట్రకేసులు

ముఖ్యమంత్రి వద్దకు రాయబారం

మదరాసు, మే 1: కమ్యూనిస్టు పార్టీ పెద్దలు కొందరు ఇవ్వాళ ముఖ్యమంత్రిని దర్శించి కమ్యూనిస్టులపై అమలులోవున్న కుట్రకేసులను ఉపసంహరించాలని కోరారు.

ముఖ్యమంత్రిని పత్రికాప్రతినిధులు విచారించగా "కమ్యూనిస్టులు అమలులోవున్న కుట్రకేసులను ఉపసంహరించాల పునః అర్థించారు. నేను వారి విన్నపమును "పరిశీలనం గా" విన్నాను. అంతట వారు వెళ్ళిపోయారు" అని తెలియజేశారు.

ఇవ్వాళ కమ్యూనిస్టు యం. యల్. ఎ. యం. యల్. సీలు కొంతిమంది కార్మికులలో లోపల్ సెక్రటేరియట్ నుండి ఈ రెగిరుగు సెక్రటేరియట్‌కు కుట్రకేసులను ఉపసంహరించాలని కోరుటకు వచ్చారు. సెక్రటేరియట్ వద్ద కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి, శ్రీ కె. పి. గోపాలన్, శ్రీ కల్యాణసుందరంగారు ముఖ్యమంత్రిని కలుసుకొని అమలులోవున్న కుట్రకేసులను ఉపసంహరించాలని విన్నవించారు.

మాచ్‌ఖండ్ ప్రాజెక్టు ఆనకట్ట ఎత్తు తగ్గించివేసే సూచన

మద్రాసు, మే 1: మద్రాసు రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ పునర్విమర్శచేసి, ఖర్చు తగ్గించడానికి మద్రాసు మంత్రివర్గంవారు పూనుకున్నారని ఆంధ్రపత్రికి ప్రతినిధికి దూతిగా తెలుస్తోంది.

ఇవాళ జరిగిన మంత్రివర్గసమావేశంలో కడపజిల్లాలో బాదాపురు రూ. 50 లక్షలు అంచనా వేసిన పాగిలేరు ప్రాజెక్టు ఖర్చు తగ్గించడానికి కోయంబత్తూరులోని రూ. 17 లక్షల ప్రాజెక్టు ఖర్చు తగ్గించడానికి, ప్రాజెక్టుని నిర్మాణ వ్యవహారాలను పునర్విమర్శ చెయ్యడానికి తీర్మానించినట్లుల తెలియవచ్చింది.

అదేవిధంగా అనంతపురంజిల్లాలోని మరొక ప్రాజెక్టు పనిగూడా తగ్గించడానికి యోచిస్తున్నారు. ఇంతవరకు ఎంతఖర్చు ఈ ప్రాజెక్టులనిమిత్తంజరిగినదని పరిశీలన చేస్తున్నారు. మాచ్‌ఖండ్ ప్రాజెక్టు ఆనకట్ట ఎత్తు తగ్గించడానికి అభిప్రాయపడారని గూడా తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుల పునర్విమర్శను గూర్చి ప్రభుత్వవర్గాలలో విచారించగా దుబారా తగ్గించి ఇరిగేషను పనులు కట్టుబిట్టంగా నడపడమే కొత్తమంత్రి వర్గంవారి ఉద్దేశ్యమని చెబుతున్నారు. ఇంతవరకు ఏవి ప్రాజెక్టుపై ఎంతెంతి వెచ్చించారు? ఇంకా ఈ యేడాది యెంతి వెచ్చించదలిచారు అది యెంతి వరకు తగ్గించడము అని ప్రభుత్వం వారు యోచిస్తున్నారు.

గుంటూర్లో నీటిక్షామం

మద్రాసుకంటే మరీ ఘోరంగా ఉందని రెవెన్యూ మంత్రి అభిప్రాయం

గుంటూరు, మే 1: గుంటూరుజిల్లా పెట్టతాలూకాలలో పర్యటనముగించుకొని, గతరాత్రి మద్రాసుకు తిరిగి వెడుతూన్న రెవెన్యూమంత్రి మూణిస్వామి నాయకర్‌గారిని మా విలేఖరి కలుసుకోగా, యీ తాలూకాల్లో క్షామపరిస్థితులు రాయలసీమలో మాదిరే ఉన్నదని చెప్పారు. గుంటూరు పట్టణంలో నీటిక్షామం మద్రాసు నగరంలోకంటే, మరీ ఘోరంగా ఉన్నదని మంత్రిగారన్నారు.

విశాఖపట్నం కేంద్ర అభివృద్ధికి ఫ్రెంచి ఇంజనీర్లు

భారతప్రభుత్వ పంచవర్షప్రణాళిక

ఢిల్లీ, ఏప్రిల్ 30: విశాఖపట్నంలోని హిందూస్థాన్ నౌకా నిర్మాణ శాలయందు పనిచేసే సాంకేతిక శాస్త్రవిషయ సహాయం ఇవ్వడానికి నౌకా నిర్మాణ సంబంధమైన ఇంజనీర్ల శాలూకు ఫ్రెంచి కంపెనీతో భారత ప్రభుత్వం 5 సంవత్సరాల ఒడంబడికను నేడు చేసుకున్నది.

ఈ ఒడంబడికమీద ఢిల్లీలో నేడు సంతకములు చేయబడెను. ప్యారిసులోని సొసైటీ ఆనోనీమ్ ఆటెలీర్సు ఎట్ చాంటియర్సు డెలా లాయర్ అనే కంపెనీతరఫు ఏజంటున్న ఇండియా ప్రభుత్వపబ్లికుపక్షాన్న శాఖా మంత్రియును యీ అగ్రిమెంటుమీద సంతకములు చేశారు. విశాఖపట్నంలోని నౌకా నిర్మాణ శాలయొక్క పక్రమ నిర్వహణ అభివృద్ధి విషయములో యీ ఫ్రెంచి కంపెనీ ఇంజనీర్లు శాస్త్రవిషయిక సలహాలు యిస్తారు. నౌకలను ఇంజనులను నిర్మించు విషయములోను నౌకకు సంబంధించిన పరికరాధన సంపత్తి విషయములోను సలహాలను యిస్తూ ఉంటారు. అందుకు ప్రతిఫలము యీ ఫ్రెంచి ఇంజనీర్ల కంపెనీకి యివ్వబడును. కంపెనీవల్ల తయారైనముంపబడిన సామగ్రియొక్క కిమ్మతు మీద నూటికి 4 వంతులెక్కన కట్టి సాలీనా యివ్వబడును. ఫ్రెంచి కంపెనీతరఫున బ్లాంచర్డుగారుబోగ్రోఫ్‌గారును అగ్రిమెంటుమీద సంతకములు చేశారు. హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ మేనేజింగు డైరెక్టరైన యం. యల్. గుప్తాగారు కూడా సంతకములు చేశారు. ఈ అగ్రిమెంటు యీ సం॥ జూలై 15 తేదీనుంచి అమలులోనికి రాగలదు. అనేకేడు ఇండియా ప్రభుత్వపు పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి కార్యాలయ మొకప్రకటన చేసెను. విశాఖపట్నంలో నౌకానిర్మాణమునకు ప్లానులుతయారుచేసి ఎస్టిమేట్లుతయారు చేయగల ఒక పెద్దఆఫీసును యీ ఫ్రెంచి కంపెనీ ఏర్పాటుచేయగలదు. నౌకానిర్మాణమునకు కావలసినఉక్కు యితర వస్తుసామగ్రులు ఫ్రాన్సునుండి గాని, యితరదేశాలనుంచిగాని సమకూర్చు చేయబడుటకు యీ కంపెనీ తన శక్తి కంచనలేకుండా కృషిచేయగలదు.

ఈ ఫ్రెంచికంపెనిని ఫ్రెంచిగా "ఏ. సి. ఎల్" కంపెనీ అంటారు. ఫ్రాన్సులో ఉన్న ఈ కంపెనియొక్క కర్మాగారములందు విశాఖపట్నంలోని నౌకానిర్మాణశాల శాలూకు ఇంజనీర్లకు తర్ఫీదుయిచ్చు నౌపంగుటకు అవసరమైన సందర్భాలలో ఏర్పాటు చేయగలదు. నౌకానిర్మాణమునకు సంబంధించిన పేర్పాటు డిపార్టుమెంట్లలో ఈ భారతీయులకు అత్యున్నతి భాధ్యతాయుత కార్యభారములను నిర్వహింపగల సామర్థ్య ప్రావీణ్యములను కలుగజేయగలదు. విశాఖపట్నం నౌకానిర్మాణశాలయందు నిర్మింపబడు నౌకలను పేలిపెనను హిందూస్థాను షిప్ బిల్డింగు కంపెనీ అనుమతితో ఇతర దేశాలలో అమ్ముటకును అందుకు తగిన చేరములనూ యితర దేశాలనుండి రాబట్టుటకునూ యీ ఫ్రెంచికంపెనీ సహాయము చేస్తుంది.

సత్యాగ్రహం భారతీయుల కే ప్రమాదకరమని సింహళ హోం మంత్రి హెచ్చరిక: ఢిల్లీసమాధానం

ఢిల్లీ, ఏప్రిలు 30: సింహళంలోని భారతీయులకు సింహళప్రభుత్వము పోటీగుంపాక్కు లేకుండా చేసినందుకై అచటి భారతీయులు సత్యాగ్రహం చేస్తున్నారు. కాని యీ సత్యాగ్రహోద్యమము మూలంగా ప్రజలకు ఉద్రేకములు కలుగుననియు, సింహళీయులకు భారతీయులకు మధ్య రోసు వేషములు పెరుగుననియు అప్పుడు సింహళీయులు చెలరేగి దౌర్జన్యములు చేయగలరనియు, అట్టి పరిస్థితిలో సింహళంలోని భారతీయులను సింహళప్రభుత్వము రక్షించుట సాధ్యముకాదనియు ఇచటి భారతీయ ప్రముఖులతో ఏప్రిలు 28 తేదీని సింహళ ప్రభుత్వ హోంశాఖా మంత్రి హెచ్చరిక చేశాడని తెలియవస్తోంది. సింహళంలోని పోలీసు సిబ్బందీ యాపత్తు సత్యాగ్రహ ఉద్యమమును ఎదుర్కొనుటకై వినియోగింప బడుటవల్ల ఇచటి భారతీయులకు ముప్పు సంభవిస్తే సింహళ ప్రభుత్వమువారిని రక్షించే బాధ్యత వహింపజాలదని కూడా అన్నారట.

ఈ విధంగా సింహళ ప్రభుత్వ హోంమంత్రి పల్కినందుకు ఇండియా ప్రభుత్వము ఆక్షేపిస్తూ ఢిల్లీలోని సింహళ రాయబారియగు సి. సుమారస్వామిగారిని పిలిపించి ఒక లేఖను అందజేసింది. ఇండియా ప్రభుత్వము తాలూకు కామనువెల్తు రాజ్యాల వైదేశిక వ్యవహారశాఖా కార్యదర్శియగు ఆర్. కె. నెహ్రూగారు యీ లేఖను నేటిసాయంకాలం అందజేశారు. ఆ లేఖలో యిలా వ్రాయబడింది. సింహళ భారతీయులు సాగించిన సత్యాగ్రహం దౌర్జన్యరహితమైంది. అచటి భారతీయులను రక్షించడానికి పోలీసుసిబ్బంది లభించదని చెప్పడంవల్ల సింహళ భారతీయులను బెదరించుచున్నట్లుగా ఉంది.

సింహళీయులను భారతీయులపై దౌర్జన్యాలకు రెచ్చగొట్టుచున్నట్లున్నది. సింహళంలోని భారతీయులు దౌర్జన్యరహితమైన ఉద్యమం సాగించుచున్నారు. గనుక వారిపైదౌర్జన్యములు జరిగినట్లయితే వారిని రక్షించుటకు సింహళప్రభుత్వము రక్షణసహాయం చేయగలదని సింహళ హోంమంత్రి ఒక ప్రకటనచేయాలి అని ఇండియా ప్రభుత్వం ప్రార్థించింది. సత్యాగ్రహం ప్రారంభమై నేడు మూడోరోజు. ముగ్గురు సింహళ మంత్రుల కార్యాలయంనెలువల 90 మందిపత్యాగ్రహులు కదలకుండా కూర్చున్నారు. కాంగ్రెసు భవనంవద్ద పోలీసుదళం కాపలా ఉంచబడింది. ఊరేగింపుగా అక్కడినుంచి పోకుండా ఉండేనిమిత్తము పోలీసులు కాపలాఉన్నారు కాని, సత్యాగ్రహులు ఒక్కొక్కరే వెళ్ళి 8 మంత్రుల కార్యాలయాల వద్ద 80 మంది చొప్పున తిష్టవేసి కూర్చున్నారు. వారిని పోలీసులు లారీలమీదయెక్కించి పూరా వెలువల 8 మైళ్లదూరంలో విడిచి పెడుతున్నారు. కాని సత్యాగ్రహులు తిరిగి వచ్చితిష్ఠ వేస్తున్నారు.

మదరాసాదు, మే 1: మదరాసు నగరంలో 6 గం అనంతరం ప్రాణంబలిచ్చిన విచిత్ర సంఘటన నేడు యిక్కడ జరిగింది. ఒక 60 ఏండ్ల స్త్రీ మరణించినట్లు ఆమె బంధువులందరు తలిచారు. దహనసంస్కారానికి సన్నాహాలు చేస్తున్నారు. దహనానికి పూర్వం స్నానం చేయిస్తూ వుండగా ఆమె కళ్లు తెరచి అందరికీ ఆశ్చర్యం సంతోషం కలిగించింది.

సాధ్యమైనంతత్వరలో హైదరాబాదులో ధాన్యంకంట్రోలు రద్దు

ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారి ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 30:— ఆహారధాన్యాల సేకరణలో తోడ్పడినందుకై హైదరాబాదు ప్రభుత్వం వారు 40 మంది రైతులను సన్మానించబోతున్నారు. నల్గొండ జిల్లా చిలాపూరుకు చెందిన ఈ రైతులను, నీరిపాయంలో సేకరింపబడిన 20 వేల మణుగుల ధాన్యాన్ని ముఖ్యమంత్రి రామకృష్ణరావు, ఆహారమంత్రి వెంకటరెడ్డిగార్లు ప్రత్యేక రైలులో ఇవాళ ఇక్కడికి తీసుకొని వచ్చారు.

ఎంత త్వరలో వీలైతే అంత త్వరలో ఆహారపద్ధాలమీద కంట్రోళ్ళను తీసివేసి, లెవీ ధాన్య సేకరణపద్ధతిని మానుకోడానికి ప్రభుత్వం ఉద్దేశించిందని రామకృష్ణరావుగారు చెప్పారు.

ప్రభుత్వపు రికార్డులలో ఆంధ్ర, రాయలసీమ అని ప్రత్యేక కేటాయింపు

వివిధశాఖల పైళ్లవిభజనలో మంత్రివర్గం అనుసరిస్తున్న కొత్త పద్ధతి

మదరాసు, మే 1: రాష్ట్రం భాషాప్రయుక్తంగా విభజన జరగకపోయినా సెక్రటేరియట్‌లో మంత్రులకు పైళ్లు పంపటంలో ఒకరకమైన పంపిణీ జరిగినట్లు తెలుస్తున్నది. ఉదాహరణకు ఆంధ్ర, రాయలసీమలకు సంబంధించినవి మినహా, తతిమా తెలుగుజిల్లాలకు సంబంధించిన విద్యాశాఖ పైళ్లను ముందు గృహనిర్మాణ కంట్రోలు మంత్రి శ్రీ రామనాయుడు రాజాగారికి పంపాలని ఆదేశించబడిందట.

ఈ సందర్భంలో ముఖ్యంగా గమనించవలసింది పైళ్ల పంపకముగూర్చి గాదు, వుత్తర్వులతో పాడిన మాటలు ఒక ప్రాంతీయులకు చాల ప్రధానంగ కనబడుతున్నాయి. ఇంతకాలము అసెంబ్లీలో గాని, వివరాలు ఇవ్వవలసిన సందర్భాలలో గాని, ఏ వివరాలు ఇచ్చినా సర్కారుజిల్లాలు, రాయలసీమ జిల్లాలని చెప్పి రెంటినీ ఆంధ్రప్రాంతంగా పరిగణించి ఇచ్చేవారు. ఇప్పుడు రాయలసీమ, ఆంధ్రప్రాంతం కాస్తటు "రాయలసీమ" అని "ఆంధ్ర" అని కేటాయించారు. ఈ మాటలు అర్థరహితంగా అవాళో చితంగా పాడినవి గాదని అనుకుంటున్నారు.

ఇండోచైనా రక్షణ: బ్రిటన్ వైఖరి

ఈడెన్ స్పష్టీకరణ

లండన్, ఏప్రిల్ 30: ఇండోచైనాపై దాడి జరిగితే పక్షంలో లోగడ కొరియాలో ఏర్పడినంతటి ప్రమాదకరమైన పరిస్థితే అక్కడకూడా ఏర్పడుతుందని బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ నేడు ప్రకటించారు.

కామన్సుసభలో కార్మిక పక్ష సభ్యుడు ఫిలిప్స్ వ్రాసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"ఆగ్నేయాసియా రక్షణకు సంబంధించిన విషయాలపై బ్రిటిష్ ఫ్రెంచి ప్రభుత్వంతో నిరంతరాయంగా సమాలోచనలు సాగిస్తూనే ఉన్నది. ఇండోచైనాపై దాడి జరిగితే ఫ్రెంచి, వియట్‌నామ్ ప్రభుత్వాలు సమితి సహాయం అభ్యర్థించినట్లయితే, ఆ దాడు సమితి ప్రణాళిక ననుసరించి ఆ దాడిని ప్రతిఘటించడంద్వారా బ్రిటన్ తన కర్తవ్యం నెరవేర్చగలదు."

శ్రీ వి. ఎల్. మెహతా గృహంలో దొంగతనం

బొంబాయి, ఏప్రిలు 30: భారత ప్రభుత్వ ఆర్థికసంఘ సభ్యుడు, బొంబాయి అర్థికశాఖా మాజీమంత్రి అయిన శ్రీ వి. ఎల్. మెహతా గృహంలో గతరాత్రి దొంగలుపడ్డారు. ఆయన గృహం ఇక్కడికి 20 మైళ్ళ దూరములో ఉన్న అంధేరీలో ఉన్నది. గృహంలో ఎవరూ లేని సమయంలో కిటికీ బద్దలుకొట్టి దొంగలు లోనికి ప్రవేశించారు.

నెల్లూరు జిల్లాలో కరువు పరిస్థితి

ప్రభుత్వ సహాయంగురించి గోపాలరెడ్డిగారి ప్రకటన

నెల్లూరు, ఏప్రిల్ 30: కనిగిరి, కొండలి, దర్శి, ఉదయగిరి, వెంకటగిరి ప్రాంతాలలో నీటికరువు జాస్తిగా వున్నదనీ, నెల్లూరు, కనిగిరి చెరువుల ఎండిపోయినవనీ జెజలాడ గోపాలరెడ్డిగారు మొన్న స్థానిక పత్రికా విలేఖరులతో ప్రసంగిసూ అన్నారు. ఈ జిల్లాలో త్రాగునీరివారణకు ప్రభుత్వం 10 లక్షలు మంజూరు చేశారనీ, ఉదయగిరిలో కొన్ని చెరువుపనులు పూర్తి అయినవనీ వారు చెప్పారు.

విలేఖరులకూ, వైర్మన్ వి. సి. సుబ్బారెడ్డిగారికి గోపాలరెడ్డిగారు అల్పాహారం విందు చేశారు. (స్వ వి)

రష్యన్ రాజధానిలో మే దినోత్సవం

మాస్కో, మే 1: మే దినోత్సవ సందర్భంలో నేడిక్కడ జరిగిన రెడ్ ఆర్మీ పెరేడ్‌లో మార్షల్ స్టాలిన్ సైనికవందనం స్వీకరించారు. మార్షల్ గోవొరోవ్ వైమాన్యాలను పరీక్షించారు.

జొన్నల కంట్రోల్ ఉత్తర్వు రద్దుకు ప్రభుత్వ నిర్ణయం

ధాన్యం కంట్రోల్ సడలింపులో తొలిచర్య?

మద్రాసు, మే 1: మదరాసు మంత్రివర్గం నేటి సమావేశంలో, జొన్నల రవాణాపైనా, కంట్రోలు ధరపైనావున్న నిబంధనలను నియమాలను రద్దుచేసినట్లు అతి విశ్వసనీయంగా తెలియవచ్చింది. యీ రద్దు రాష్ట్రమంతటికీ వర్తిస్తుంది. ఆహార ధాన్యాలపై ప్రస్తుతంవున్న కంట్రోళ్ళను సడలించడంలో దీన్ని తొలి చర్యగా భావించబడుతున్నది.

ప్రస్తుతం జొన్న రవాణా విషయంలో వున్న కంట్రోలు నిబంధనలు ప్రకారం రెండెడ్లబండిమీద, ఒంటిఎడ్లబండిమీద, తలమోటల ద్వారా మాత్రమే ఒక జోటనుంచి మరొక జోటకు తీసుకు పోవచ్చు. మోటారు లారీలు మొదలైన యంత్ర వాహనాల ద్వారా తీసుకు పోదలుచుకుంటే, ముందుగా కలెక్టర్ల అనుమతి పొందవలసి వున్నది.

కొండూరు గ్రామంలో ఘోర మైన అగ్ని ప్రమాదం

44 వేల రూ.ల ఆస్తి నష్టం

విజయవాడ, ఏప్రిల్ 30: ఇవతికి 41 మైళ్ళ దూరంలోఉన్న కొండూరు గ్రామంలో, నిన్న గొప్ప అగ్నిప్రమాదం సంభవించింది. సుమారు 43500 రూ.ల విలువగలఆస్తి నష్టమైపోయింది.

విజయవాడనుండి స్పెషల్ ఆఫీసర్ టి. యం. కృష్ణారెడ్డిగారి ఆధిపత్యాన రెండు అగ్నిమాపక యంత్రాలు ఆ వూరు వెళ్లి, అరుగంటలసేపు తంటాలు పడి మంటలను అదుపులోకి తేగలిగాయి. ఈ ప్రమాదంలో 100 పూరిళ్లు, కొట్టాలు, గడ్డివాములు, కరెన్సీనోట్లు, ఆహారధాన్యాలు, కలపతినలు బడిపోయినవి. తినులబడిపోయిన ఆహారధాన్యం వెలకి వేల రూ.లవరకు ఉండవచ్చునని అంచనా. (పి.టి.ఐ.)

జపాన్ చక్రవర్తి భవనంపై దాడి

టోకియో, మే 1: నేడు దేశోల్పవాలలో పాల్గొన్న కార్మికులలో కొందరు యీ రోజున హిరోషీటో చక్రవర్తి భవనంలో చొరపడదానికి రెండు పర్యాయాలు ప్రయత్నించారు. పోలీసులు వారిని వెనక్కగొట్టి తరిమివేశారు.

జపాన్ నూతన విదేశాంగకార్య మంత్రి నియామకం

టోకియో, ఏప్రిల్ 30: జపాన్ ప్రధాని షిగేరు యోషీదా యీరోజున కట్టుబాటుతో ఒకజాతిని విదేశాంగ మంత్రిగా నియమించారు. ఇంతవరకు ప్రధాన మంత్రే విదేశాంగ వ్యవహారాల శాఖ కూడా నిర్వహిస్తున్నారు.

హిమాలయపర్వతశ్రేణిలో దేవతల నందన వనమనంబడు
కాశ్మీరదేశమును సందర్శింపుడు
45 క్షేత్రములు (స్పెషల్ కేరేజ్) 58 రోజులు
29-5-1952 తేదిని రాజమండ్రినుంచి బయలు దేరును.
3-వ క్లాసు టిక్కట్టు భోజనముతో సహా కాశ్మీరు చేర్పు రు. 590/-
3-వ క్లాసు టిక్కట్టు భోజనముతో సహా కాశ్మీర లేకుండగ, ఉత్తరదేశ యాత్రకు మాత్రం రు. 535/-
జయులు దేరు కాలము ఆయా సమీపములో నున్నందున ది 15-వ తేదీ లోపున టిక్కట్టు 1-కి రు. 100/-లు అడ్వాన్సు కట్టి సీటు రిజర్వు చేసుకొనుడు. పూర్తి వివరములకు:
ఆర్థ నిజయ:— కె. యల్. యన్. శాస్త్రి.
జయలక్ష్మి యాత్రా స్పెషల్, నల్లమందుసందు, రాజమండ్రి.

గంటల పంచాంగం

నందన సంవత్సర వైశాఖ శు॥ అష్టమి
1952 మే 2 శుక్రవారం
శు॥అష్టమి రా 10-42 తుదు ఉ 5-40
వర్జ్యం సా 8-5 ల 9-58 వ
శు॥ నవమి మే 3 శనివారం
శు॥నవమి రా 1-1అ॥రే వ 3 వరిర్జ్యం
రా 10-4 ల 11-51 వ



ఆంధ్రపత్రిక

ఉత్తర భారతదేశ మొదటి దినపత్రిక
యథార్థమును తన మనస్సాక్షి కనుగొని
కొనుటకు పనిచేయుచున్నది కనుక
పరమపరమ్మతపరమం శ్రేష్ఠ (మహాభారతము)

నందన సం॥ వైశాఖ శు॥ అష్టమి
శుక్రవారం

ముఖ్యమంత్రి అభిభాషణ

ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు మొన్న పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఎన్నో విషయాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు కొన్ని విషయాలపైతమ ప్రభుత్వ విధానాన్ని వివరించారు ముఖ్యమంత్రి వెల్లడించిన అభిప్రాయాలుగాని, వివరించిన విధానాలుగాని రాష్ట్ర ప్రజలకు అంతరార్థాన్ని ఇవ్వజాలవు దుర్భరంగా వుంటున్న వర్తమాన ఆర్థికపరిస్థితి త్వరలో తొలగిపోగలదనే ఆశ కలగడం లేదు ధైర్యంగా భవిష్యత్తును ఎదుర్కొనడానికి తగిన ఉత్సాహాన్ని ఇవ్వడం లేదు

పన్నులను హెచ్చు చేయబోమని కొత్తపన్నులను విధింపబోమని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు బాగానే వుంది కాని ప్రజల ఆదాయం పెరుగుతూవున్న సమయంలో ప్రభుత్వాలు పన్నులను హెచ్చించుతూ వచ్చినవి. పెరిగిన ఆదాయం నిలకడగా వుండి ఖర్చులు పెరుగుతూవున్నప్పటికీ పన్నుల ప్రమాణాన్ని తగ్గించలేదు. ఇటీవల ధరల తగ్గుదలవల్ల ఆదాయం తగ్గిపోవడం సంభవించింది ఆ ప్రమాణంలో జీవనవ్యయ ప్రమాణం తగ్గలేదు. ఈ పరిస్థితుల్లో అవకాశం వున్నంతవరకు ప్రభుత్వమైనా పన్ను భారాన్ని తగ్గించేందుకు ప్రయత్నించవలసి వుంది ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు ఆ విషయం తమ ఆలోచనలో వున్నట్లు సూచనగానైనా చెప్పలేదు ఇది ఇలా వుండగా ప్రభుత్వ నాన్ గెజెటెడ్ వుద్యోగుల పిల్లల విద్యాభ్యాసానికి ప్రత్యేక ఏడు పాయాలను కల్పిస్తూ, ఇందువల్ల ప్రభుత్వానికి, స్థానిక సంస్థలకూ వచ్చే నష్టాన్ని భర్తీచేసుకునేందుకు, ఇతర విద్యార్థుల నుండి హెచ్చుజీతాలు వసూలు చేయడం జరగవచ్చునని సూచించారు అలాగే రేపు ఉచిత చికిత్స, వైద్య సౌకర్యాలను కల్పించేందుకు ఇతర వర్గాలకు చెందినవారినుండి ఎక్కువ చార్జీలను వసూలుచేయ నారంభిస్తే ప్రభుత్వోద్యోగులకు వీటివల్ల లభించే ప్రయోజనాలు ఎలా వున్నా, ఇతర వర్గాలవారు కొత్తి "ప్రచ్ఛన్న పన్నులను" చెల్లించవలసివస్తుంది

నిరుద్యోగులను, మధ్యతరగతివారిని ప్రత్యేకం కనిపెట్టి వుండవలసిందే వారిలో అసంతృప్తి ఏర్పడకుండా చేయవలసిందే అందుకు ఏ ప్రభుత్వం ఏ దర్యలు తీసుకున్నా ఎవ్వరూ కాదనరు కాని అట్టి మధ్య తరగతివారు కేవలం ప్రభుత్వోద్యోగాల్లో మాత్రమే లేరని ముఖ్యమంత్రి గుర్తించాలి నాన్ గెజెటెడ్ ఉద్యోగులకు, గ్రాంటు స్కూళ్ల ఉపాధ్యాయులకూ ప్రస్తుతం జరుగుతూన్న అన్యాయాలను తొలగించడానికి ప్రయత్నించవలసిందే అప్రయత్నాలు ఫలప్రదం కావడానికి అందరూ సహాయపడవలసిందే

అయితే రాష్ట్రముఖ్యమంత్రి మిగతా 'జనాభా' గురించి కూడా ఇంతటి శ్రద్ధ వహించాలి మద్యపాన నిషేధం, కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు, రాయలసీమ ఔదాసీన్యం, అభివృద్ధి ఆంధ్రరాష్ట్రం గురించి ముఖ్యమంత్రి క్రొత్త విషయాలు ఏమీ చెప్పలేదు కృష్ణా-పెన్నారు ప్రాజెక్టును గురించి శ్లోకాలమీద నివేదిక తమకు అందలేదని ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యంగారు చెల్లడించారు అదేరోజున రెవిన్యూమంత్రి శ్రీ మాణిక్యవేలు నాయికర్ గారు నందికొండ ప్రాజెక్టు పరిశీలనను తక్షణం జరిపిస్తామని చెల్లడించారు ముందు ఏమవుతుందో తెలియని కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు పరిశీలన పని ప్రారంభం కాగలదని తెలుసుకొని ఆంధ్రులందరూ సంతోషించగలరు కాని ఆ ప్రాజెక్టు పని అంతటితో నే-రామపాదసాగర్ ప్రాజెక్టు పని పరిశీలనే-అగిపోదను విశ్వాసాన్ని ప్రజలకు కల్పించవలసివుంది. ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రి తెలిపిన విషయాలు ఇట్టి విశ్వాసాన్ని కల్గించడం లేదు

ఆంధ్రరాష్ట్రం విషయంలోనూ ముఖ్యమంత్రి గతాన్ని గురించి దీర్ఘంగా చెప్పారుగాని ముందు జరుగనున్న పనిని గురించి ఏమీ చెప్పలేదు స్వామిసీతారాం ఇంకా సత్యాగ్రహం ప్రారంభించలేదని తెలుసుకున్న తరువాత కూడా వారు తమ ముందు కార్యక్రమాన్ని సూచించక పోవడం శోచనీయం ఒక శతాబ్దం క్రిందట కాదుగదా, కనీసం ఒక దశాబ్దంక్రితం రాష్ట్రం ఏర్పడివున్నా, ఎక్కువ చిక్కులు వుండేవిగాదు. దశాబ్దాన్నర క్రితం రాజగోపాలాచారిగారే ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాష్ట్ర నిర్మాణం చాలా సులభంగా వుండి వుండేది కాలయాపన వల్ల సమస్యలు క్లిష్టమవుతాయని గ్రహించిన ముఖ్యమంత్రి ఇకనైనా మిదటకాలహరణానికి అవకాశ మివ్వరని ఆశిస్తున్నాం

కంట్రోల్సు విషయంలో ముఖ్యమంత్రి అభిప్రాయాలు కొంచెం మార్పు పొందినట్లు కన్పిస్తుంది అయితేగాని వంపత్సరాలక్రిందట వారు కేంద్ర ప్రభుత్వంలో వాణిజ్య పారిశ్రామిక శాఖా మంత్రిగా వున్నప్పుడు వారు కంట్రోల్సును గురించి చెల్లడించిన అభిప్రాయాలను ప్రజలు మరచిపోలేదు అప్పటికంటే ఇప్పుడు కంట్రోల్సు సమర్థంగా అమలు జరుగుతూవున్నవని వారు భావిస్తున్నారేమో? ఇతర వస్తువుల కంట్రోల్సును గురించి ప్రభుత్వ విధానం ఏమైనప్పటికీ, ధరల కంట్రోలు విషయంలో ఈ ప్రభుత్వానికి అధికారం లేనప్పటికీ జిల్లాల మధ్య, ఆహారధాన్యాల రవాణాలపై వుంటున్న కంట్రోల్సును కొంతివరకు వెడలించడంగురించి ప్రభుత్వం ఆలోచించడం అవసరం ఇతర ప్రాంతాలకు వంపే నిమిత్తం మిగులుజిల్లాల్లో వసూలుచేసిన ధాన్యం రవాణావిషయంలో కూడా ఇప్పటి ఏర్పాట్లు అంత తృప్తికరంగా లేవు

ఈ సమస్యలన్నింటిపై నూత్న ప్రభుత్వ విధానాన్ని రెండు మూడురోజుల్లో గవర్నరుగారు తమ ప్రసంగంలో వివరించవచ్చును ముఖ్యమంత్రి మొన్న చెల్లడించిన అభిప్రాయాలకు గవర్నరు ప్రసంగం భిన్నంగా వుండకపోయినా ఇంతకంటే సమగ్రంగా, ఆశాజనకంగా ఉండగలదని విశ్వసిస్తున్నాం.

సూడాన్ సమస్యపై బ్రిటిష్ ప్రతిపాదనలు

కైరోకు రాయబారి స్టీవెన్సన్ ప్రయాణం

లండన్, ఏప్రిల్ 30: సూడాన్ సమస్యా పరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వం తయారుచేసిన కొత్త ప్రతిపాదనలను తీసుకొని బ్రిటిషు రాయబారి సర్ రాల్ఫ్‌స్టీవన్సన్ కైరోకు తిరుగు ప్రయాణమైనారు అయితే రేపు బ్రిటిషు విదేశాంగ కార్యాలయం నేటి రాత్రి ప్రకటించింది. బ్రిటిషు ప్రభుత్వ విదేశాంగమంత్రి ఆంథొనీ ఈడెన్, సూడాన్ గవర్నరు జనరలు సర్ రాల్ఫ్ బాలోతోను కైరోలోని బ్రిటిషు రాయబారి సర్ రాల్ఫ్ స్టీవన్సన్‌తోను 10 రోజులపాటు ఎడతెగకుండా సంప్రతింపులుజరిపి ఈ ప్రతిపాదనలను తయారుచేశాడు దరిమిలా ఈ బ్రిటిషు మంత్రివర్గంకూడా ఈ ప్రతిపాదనలను చర్చించి ఆమోదించటం జరిగింది లండన్‌లోని ఈజిప్షన్ రాయబారి అబ్దుల్ ఘనీ ఎల్ అమీర్ పాషాను బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెన్ శ్రీందటివారం ఏ ప్రతిపాదనలైతే చేశాడో, అవే ఇప్పుడు బ్రిటిషు ప్రభుత్వంయొక్క ఆమోదముద్రతో ఈజిప్షన్ ప్రభుత్వానికి అధికారిత్వాన్ని అందజేయబడుతున్నాయని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అబ్దుల్ ఘనీ అమీర్ పాషా ఈ ప్రతిపాదనలు సంతృప్తికరంగా లేవని విదేశాంగమంత్రికి ఇదివరకే తెలియచేశాడు అయినాకూడా బ్రిటిషుప్రభుత్వం వాటినే ఇప్పుడు మళ్లీ ప్రతిపాదిస్తున్నదంటే, బ్రిటిషుప్రభుత్వం సూడాన్ సమస్య విషయంలో తన వైఖరిని మార్చుకోదలచలేదని స్పష్టం అవుతున్నది

ఈజిప్టురాజును సూడాన్‌కుగూడా రాజానాగల క్రిత్రవాలాబద్దతా లేనివిషయమై సూడాన్ ప్రజల అభిప్రాయాన్ని గూడా తెలుసుకోవలసి వుంటుందనీ, బ్రిటన్ సూడాన్, ఈజిప్టుప్రతినిధులు ఈ విషయాన్ని చర్చించడానికి భార్టూమ్‌లో ఈ గ్రీష్మ, ఋతువు అంతా సమావేశం కావాలని బ్రిటిష్ ప్రభుత్వం సూచించినట్లు తెలుస్తున్నది ఆంగ్లో ఈజిప్షన్ రాయబారాలకు ఈ సూడాన్ సమస్యే ఇప్పటికీ ప్రధాన ప్రతిబంధంగావుంది. మధ్య ప్రాచ్య రక్షణ విషయమై ఉభయ పక్షాలకు ఇదివరకే అంగీకారం కుదిరింది కాని మధ్యప్రాచ్య రక్షణ వ్యవహారమూ సూడాన్ సమస్యా ఒకదానితో ఒకటి ముడిపడి వుండటంవల్ల, వాటిల్లో దేని మీద అంగీకారం కుదరక పోయినా, రాయబారాలు మొత్తంగా విఫలం అవుతాయి.

కే. టి. షా గారికి వోటు ఇవ్వాలి

యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంటు నిర్ణయం

మద్రాసు, మే 2: భారత ప్రభుత్వాధ్యక్షుడు పదవికి ఎన్నికకోసంటై కాశీంద్రప్రసాదుగారితో పోటీచేయబడ్డ శ్రీ టి టి కృష్ణమాచారి కే వోటు యివ్వవలసిందని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంటు సభ్యులకు నేడు టి ప్రకాశంగారి అధ్యక్షతన రాజాజీ హాలులో మధ్యాహ్నము 2-30 గంటలకు సభచేసి తీర్మానించిరి.

మద్రాసు రాష్ట్ర అసెంబ్లీ సభ స్పీకరుపదవికన్నా డిప్యూటీ స్పీకరు పదవికన్నా డెమోక్రటిక్ ఫ్రంటు అభ్యర్థిని యింకా నిర్ణయించ లేదు. 8 కి-53 లేదీన హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ 5-30 గంటకు తిరిగి మద్రాసు చేరుతుందనుటకు బాయిజా చేశారు.

పంచాయతీబోర్డు అధ్యక్షుల తొలగింపు

మద్రాసు, మే 1: ఉద్యోగ విభులను సక్రమంగా నిర్వహించని కారణములమీద మద్రాసు గ్రామ పంచాయతీల చట్టం కిక్షన్ 47 (1) పనుపరించి పశ్చిమ గోదావరిజిల్లా, కాకినాడగూడెం తాలూకా పందనపల్లి పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ కె సత్యనారాయణగారిని పరకాపురం తాలూకా పరకపురం పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ అడ్డాల సూరియ్యగారిని 1952 ఏప్రిల్ 29నుండి అధ్యక్షపదవుల నుండి తొలగించవలెనని స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరు ఉత్తర్వులిచ్చారు.

ట్యునీషియాసమస్యపై సమితి ధోరణి

వివిధరాజ్య ప్రతినిధులకు రాజేశ్వరదయాళ్ లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 ట్యునీషియా వివాదవిషయమై ఐక్యరాజ్యసమితిలో భారతప్రభుత్వ ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్ గారు సమితిలోని వివిధ దేశాలప్రతినిధులకు ఇటీవల ఈ క్రింది విధంగా ఒక లేఖవ్రాశారు భారతప్రభుత్వం యీ లేఖ సారాంశాన్ని యీ నెల అధికారికత్వా ప్రకటించింది భద్రతామండలి ట్యునీషియా వివాదను చర్చించడానికి నిరాకరించటం ఎవిధంగాను సమర్థనీయంకాదని వాదిస్తూ ఆయన ఆ లేఖలో ఇలా వ్రాశారు:- "భద్రతామండలికి యీ విషయమయి మేము శీఘ్రంగా చేయదుచేశాడు ఫ్రాన్సు ఆక్రమణపరచాలనే ఉద్దేశ్యంతో కాదు ట్యునీషియా ఫ్రాన్సు ఈ వివాదను పారదర్శకంగా పద్ధతిగా చేసుకోవాలని మేము కోరుతున్నాము

అంతర్జాతీయ వివాదలను ఆరమరికలు లేకుండా చర్చించి సామరస్యంగా పరిష్కరించడానికే ఐక్యరాజ్యసమితి ఉద్దేశింపబడ్డది, అటువంటప్పుడు ఏవివాదను గాని, భద్రతామండలి చర్చించడానికి నిరాకరించటం, ఐక్యరాజ్యసమితి మూలసూత్రాలకే విరుద్ధం, అంతేగాదు ఐక్యరాజ్యసమితి ఐక్యతకు మనుగడకు గూడా హానికరం అదికాక ఈ విషయమై ఫిర్యాదుచేసిన రాజ్యాల సంఖ్య గూడా ఏమంతి తక్కువ కాదు ఐక్యరాజ్యసమితి శాలను కొలాలపాటు నిలిచి ప్రపంచశాంతి రక్షించగలగాలంటే, ఒకరాజ్యానికి ఇంకొకరాజ్యానికి ముఖ్య విభేదాలు మాపటం తూమకోవాలి, అర్థికంగాను సైనికంగాను దుర్బలమైన రాజ్యం సమితి శ్రద్ధగా వింటుందనీ, అందరిపట్ల సమబుద్ధితో వ్యవహరిస్తుందనీ నమ్మకం కలగాలి ప్రపంచం ఈ రోజు పరిణామదశలోవుంది; విదేశాల పరిపాలన క్రిందవున్న ప్రజలు స్వాతంత్ర్యోద్యమం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వారి ఆకాంక్షలు కొంత కాలమాయినా మరి కొన్నాళ్లకైనా ఫలించక తప్పదు కాని ప్రపంచంయొక్క శాంతిని భద్రతనూ అన్ని రాజ్యాలూ అందులోముఖ్యంగా అగ్రరాజ్యాలు అంతోఇంతో త్యాగిత్యాగం చెయ్యకతప్పదు ఐక్యరాజ్యసమితిపట్ల మీలో ప్రతిఒక్కరూ మీ విధ్యుక్త క్షత్రధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించవలసిందని విన్నవిస్తూ పూర్వకంగా నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

విజయలక్ష్మీప్రభృతులకు చైనాలో సన్మానం

హాంకాంగ్, ఏప్రిల్ 29: భారతదేశమునుండి చైనాకు శ్రీ మతి విజయలక్ష్మీ పండిట్ నాయకత్వమున వచ్చిన పాంచ్కృతిక రాయబార వర్గము పెకింగు నగరం చేరింది ఈతరోజున ఏ పదార్థ సంబంధాలకు ప్రపంచ రాజ్యాలు పరితపిస్తున్నాయో దానిని ఆ శ్వేషించుటకొరకే మేము యిక్కడికి వచ్చామా అని విజయలక్ష్మీ పండిట్ యిచటకు చేరిన నిముటలో అన్నది చైనాకు స్వాతంత్ర్య భారతదేశానికి ప్రభుత్వము తరుపున రాయబారవర్గము నాయకత్వంయిచే మిందటి వర్యాయం నీకు విమానాశ్రయం దగ్గరనే నిరికి పుష్పగుచ్చము విచ్చబడెను కమ్యూనిస్టుచైనా ప్రభుత్వపు ఉప విదేశాంగ మంత్రియగు చాంగ్ హాన్ భూగారు మరియు యితర ఉన్నతస్థాయి అధికారులు భారత రాయబార వర్గానికి స్వాగతమిచ్చారు. వారి గౌరవార్థము జరుపబడిన విందులో చాంగ్ హాన్ భూగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు ఇటువంటి పాంచ్కృతిక రాయబారవర్గము చైనాకు రావడంవల్ల చైనాకు ఇండియాకు మధ్య స్నేహ సౌహార్ద సంబంధములు సంస్కారవిశేషములు పరస్పరము విస్తరించగలవు. ఇట్టి స్నేహసంబంధము రెండు పెద్దరాజ్యాలమధ్య వృద్ధి పొందడం మూలంగా అసియాఖండపు శాంతిని, ప్రపంచశాంతిని కాపాడగలమేర్పడుతుంది తూర్పుకు పడమటికి మధ్యనే కాక చైనా ప్రభుత్వపు పత్రికాధ్యక్షుడు యోక్ చిచుఆంగ్ గారును, పాంచ్కృతిక వ్యవహార ఉపమంత్రి టింగ్ సీలిన్ గారును, ఇండియాలోని చైనా రాయబారియగు యూయాన్ చుంగ్ సీ మహాశయుడు చైనాలోని భారత రాయబారి యగు పర్దాను కె యం పణిక్కరు గారును ఇండియా రాయబార కార్యాలయంలోని ఉద్యోగులను పోజరైనారు

పెకింగ్‌కు భారతకార్మిక ప్రతినిధివర్గాల రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: అఖిలచైనా కార్మిక సమాఖ్య ఆహ్వానం పురస్కరించుకుని చైనాకు బయలు దేరిన భారత కార్మిక ప్రతినిధి వర్గం పెకింగు చేరుకున్నారు. పెకింగులో జరిగిన ఉత్సవాలలో పాల్గొన్న తరువాత వారు చైనాలో అంతటా పర్యటించనున్నారు.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హిందీ మజ్‌దూర్ సభా, యునైటెడ్ ట్రేడు యూనియన్ కాంగ్రెసు, యునైటెడ్ ట్రేడు యూనియన్‌ల ప్రతినిధులు 19 మంది ఈ ప్రతినిధి వర్గంలో సభ్యులు.

నెల్లూరు బస్సు కార్మికుల సమ్మె

పలుచోట్ల సంఘర్షణలు: 50 మంది అరెస్టు

నెల్లూరు, మే 1: మొన్న రాత్రి ప్రారంభమైన నెల్లూరు బస్సు కార్మికుల సమ్మె యింకా కొనసాగుతునే ఉన్నది నిన్న పాయంత్రం పెన్నా నదిగట్టు సెంబడి జరుగుతున్న ప్రయాణీకుల బస్సును, సమ్మె చేస్తున్న కార్మికులు అటకాయించిన సందర్భంలో, పోలీసులకు సమ్మె దారులకు సంఘర్షణ జరిగింది అద్దెకు తీసుకొనబడిన జీపు కర్రలతో యీ బస్సునడపబడుతూందనిఅంటున్నారు ఈ బస్సు ముందుకు సాగిపోకుండా సమ్మెదారులు అడ్డంగా పడుకొని, పోలీసులు రెచ్చగొట్టి చెప్పినా లేవక పోవటం, అంతట పోలీసువారు లాఠీలు ప్రయోగించినట్లు తెలియవచ్చింది

గ్రాండు ట్రంకురోడుమీద దరగమెట్టవద్ద మరోసంఘర్షణ జరిగింది సమ్మెదారులు, దక్షిణదిశగా పోతున్న ఒక బస్సునఆటకాయించారు బస్సు వెళిపోకపోతేనేమి జిల్లాపోలీసుసూపరింటెండెంటుగారు ఉత్తర్వు చేయగా గంగారమణయ్య, పి పి రెడ్డి, వాసా వాసు (యం పి) కాకిరెడ్డి ఎం ఎల్ ఎ, గౌ॥ రామచంద్రారెడ్డి గారలు తోక్కడం కల్పించుకొని, బస్సు నడుపుతున్న డ్రైవరుకు లైసెన్సు లేదని, కండక్టరు గూడా లేడని, యీ ప్రయాణ బస విరుద్ధమని, కాబట్టి బస్సు ముందుకు పోకూడదని అధ్యక్షులకు చెప్పారు

జిల్లా కలెక్టరు పనుపున అసిస్టెంటు కలెక్టరుగారు అరెస్టుకర్రీ, సమ్మె కార్మికుల పట్టుదలనాశి తిరిగి పర్యటనలేని కారణాలు అక్కడ 50 మందిని అరెస్టుచేసి, అరెస్టువారి పదిలి చేశారు.

రాయలసీమ క్షామ నివారణకు సహాయం

బొంబాయిలో అనంతశయనం అయ్యంగారి కృషి

బొంబాయి, ఏప్రిల్ 30 మద్రాసు గవర్నరు ప్రకాశమువారనివిధి ఉదారంగా సహాయం చేయాల్సిందని పార్లమెంటు డెప్యూటీస్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు బొంబాయి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తిచేశారు ప్రకాశపితిత రాయలసీమప్రజలకు సహాయం సేకరించడానికి ప్రత్యేకంగా పర్యటిస్తున్నారు బొంబాయి నగరంలో వారు పాలుగు రోజులపాటు ప్రముఖ వర్తకులను, పారులను మార్వాడీ శ్రీ జి. బిర్లా, ఎస్ కె పాటిల్ ముఖ్యుల ప్రముఖులను అనేకులను ఆయన కలుసుకున్నారు. రాయలసీమ ప్రజలకు చీరలు, బట్టలు పంపిస్తామని బొంబాయి మిల్లు యజమానులను కోరుతామని అని విలేకరులతో మాట్లాడుతూ అనంతశయనం అయ్యంగారు వెల్లడించారు. ప్రకాశం మద్రాసు గవర్నరుగారివారి పంపగా పాటిల్ గారు వాగ్దానంచేశారు శ్రీ అయ్యంగారు బొంబాయి రాయలసీమ ప్రకాశనివారణనిధి కార్యదర్శి కాగా చేయన్ గారివారు కూడా మార్చి 1948 నెలలోనే వసూలయినదానిలో మిగిలిపోయిన 85,000 రూపాయలను మద్రాసు గవర్నరుగారివారి పంపాలని కోరారు. ఇంకా ద్రవ్యం వసూలుచేయాల్సిందని అయ్యంగారు బొంబాయి ఆంధ్రులను కోరారు

కృషిక్ పార్టీ కార్యవర్గ సమావేశం

నందికొండ ప్రాజెక్టుపై చర్చ

దిల్లీపల్లి, మే 1: కృషిక్ లోక్ పార్టీ కార్యవర్గ సభ్యులు, కార్యనిర్వాహక సభ్యుల సంయుక్త సమావేశం నిన్న దిల్లీపల్లిలో జరిగింది రాయలసీమలో నెలకొని వున్న పరిస్థితులనుగురించి, నందికొండ ప్రాజెక్టు నిర్మాణం విషయం గురించి, చర్చించి, మే 2 న లేదీ ఉదయం మద్రాసులో (59 రాయపేట హైరోడ్డు మైలాపూరు) తిరిగి సమావేశమగుటకు నిశ్చయించుకొన్నారు

ఈ సమావేశానికి సభ్యులంతా హాజరు కావలెనని, కార్యదర్శి పంగట సుబ్బయ్యగారు కోరుతున్నారు

సర్వోదయ సమాజ స్థాపనకు కృషి

హరిజనాభ్యుదయ ప్రాధాన్యం: విద్యామంత్రి ఉద్బోధ

మద్రాసు, మే 1: "మన మంతా గాంధీజీ బోధించిన సర్వోదయ సమాజ స్థాపనకు సర్వ సమర్పణతనికి కృషి చెయ్యాలి ఈ సందర్భంలో పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులపైన, హరిజన శిక్షణ శాఖను నిర్వహించే అధికారులపైన భారం అపారంగా ఉన్నదిగా" అని మద్రాసు ప్రభుత్వ విద్యామంత్రి డా॥ మల్లవరపు సుబ్బరాయుడు రావుగారు విన్న పాయంత్రం హరిజన శిక్షణశాలవారి నిర్వహణలో ఉన్న కే హరిజన పాఠశాలల వార్షికోత్సవానికి హాజరుకాకలలో వి హెచ్ పి. వి హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్లో అధ్యక్షతవహిస్తూ చెప్పారు

ఆర్ జేవియల్ గారు వార్షికోత్సవ నివేదికను చదువుతూ ఆ పాఠశాలలకు కావలసిన అధిక పోషకత్వాలను గూర్చి వివరించారు. డి ఇ ఓ టెలస్ గారు హరిజన శిక్షణశాలల చేస్తున్న విద్యా సేవను పొగడారు ఎ కృష్ణన్ ఎం. ఎల్. ఎ గారు హరిజన అభివృద్ధికి ప్రభుత్వం ఇంకా హెచ్చు నిధులు కేటాయించాలన్నారు. ఎ జి విల్సాయిస్ (జెపి ఇన్ స్పెక్టరు) తిరిగి ఉపాధ్యాయులు సహకారంతో పనిచేసి నప్పుడు పిల్లలు విద్యావంతులు కాగలరన్నారు.

గౌ॥ డా॥ ఎం వి కృష్ణారావుగారు విద్యా, హరిజన శిక్షణశాలలు తమకు వచ్చి తమకు ఇలోధికనీడ చేయదానికి అవకాశం లభించినందుకు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. పాఠశాలల్లో విద్యార్థులకు అధికపోషకత్వాలు చేయబడగలవన్నారు ఇవ్వకపోతే ఎవ్వరూ ఎట్టి అవకాశాలను పొందలేరనీ, సర్వసమర్పణం లేకపోతే సర్వోదయ సమాజం కాగలదనీ, నిన్నటి పాఠశాల ఉద్ఘాటనకు తూరిజన శిక్షణ కార్యవారి పనికావాలనీ అన్నారు హరిజనాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. పోటీలలో గెల్చిన పిల్లలకు మంత్రిగారు బహుమతులు పంచిపెట్టారు.

రెడ్‌హిల్సు నీటిమట్టం

తూర్పుజిల్లా రెడ్‌హిల్సు చెరువులో నీటిమట్టం 27.49 అడుగులు ఉన్నది ఇంత చెరువులో 1½ అడుగుల నీరు మాత్రమే ఉన్నది.

కామరసాగరం చెరువువద్ద 80 మూరులలో 20 మూరులు తివ్వడం పూర్తి అయినది తిమ్మా మూరులు తివ్వడం కూడా ఈనెల మధ్యలో పూర్తి అవుతుందట. అప్పుడే వాటిలో ఎనిమిదింటినుంచి నీరు పంపుచేస్తున్నారు పంపులను విద్యుచ్ఛక్తితో నడిపే ఏర్పాట్లు కూడా చేయబడతవి.

ఉద్యోగ వార్తలు:

మదరాసు, మే 1: పి. డబ్ల్యు. డి చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. ఆర్ వంకటాచారికి మే 1 నే నుండి 19 రోజులు సెలవు మంజూరుచేశారు.

పాపట పంటరక్షణ ఉద్యోగి శ్రీ వి తిరుమలరావుకు ఏప్రిల్ 8 నుండి ఒక నెల 15 రోజులు సెలవయిచ్చారు

దిలీపు అయినప్పటినుండి డిప్యూటీ కలెక్టరు శ్రీ పి. కోటేశ్వరరావుకు 3 నెలలు సెలవు మంజూరుచేశారు

డా॥ కె హనుమంతరావుకు కర్నూలునుండి ముఖ్యంగా హైదరాబాదు ఎత్తిపోతల ప్రాజెక్టు క్రింద పెల్లలఖీసరుగా నియమించారు

డా॥ వల్లభరావుకు కర్నూలులో డా॥ హనుమంతరావుగారికి పెల్లలఖీసరుగా నియమించారు.

ఆంధ్రా పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. నరసింహారావుకు ఏప్రిల్ 18 నుండి 3 నెలలు సెలవు ఇచ్చారు.

అఖిలభారతీయ లేపాలాపనివారల యూనియను మహాసభ

మదరాసు ఏప్రిల్ 30: అఖిలభారత లేపాలాపనివారల యూనియన్ 31వ మహాసభ గోచిలెటిహాలులో మే 31, జూన్ 1వ తేదీలందు శ్రీ టి మస్. రామమనంగారి అధ్యక్షతన సమావేశమగుతుంది మే 31 నుండి రాజన్ గారు పోస్టుమాస్టరు జనరలు సమావేశమును ప్రారంభిస్తారు

మంత్రిగారు సమాధానం చెప్పుతూ కస్తురెబిపేట మూడురోజుల క్రితమే ఈ గ్రామానికి కూడ మంజూరు చేశారని, చెరువు మరమ్మత్తులు కూడా ఆమోదించారనీ వెంటనే పని ప్రారంభం కాగలదనీ, దీనికి మరుగుదొడ్లు 21 చేలు అంటవా వేశారనీ అన్నారు

నందికొండ ప్రాజెక్టును గూర్చి ప్రస్తావిస్తూ అది చాల పెద్దవిషయమనీ, ఒక్క మద్రాసు ప్రభుత్వము మాత్రమే చేయగలిగింది కాదనీ, అది కేంద్రప్రభుత్వము వారిదైన, ఫైనాన్సు కమీషనుకు వారిదైన, కేంద్రప్రభుత్వము వారి గ్రాంటులమీద ఆధారపడి ఉందనీ, ఏది ఏమైనప్పటికీ దానివిషయమై మద్రాసు ప్రభుత్వము తగినంతశ్రద్ధగా తగినంత పొదుపుతోతో పరిశీలింపగలదనీ హామీ ఇచ్చారు. రాజగోపాలాచారిగారనీ తమరూ అభినందించిన ప్రజల రాజకీయచైతన్యాన్ని అభినందించారు!

నందికొండ ప్రాజెక్టును గూర్చి ప్రస్తావిస్తూ అది చాల పెద్దవిషయమనీ, ఒక్క మద్రాసు ప్రభుత్వము మాత్రమే చేయగలిగింది కాదనీ, అది కేంద్రప్రభుత్వము వారిదైన, ఫైనాన్సు కమీషనుకు వారిదైన, కేంద్రప్రభుత్వము వారి గ్రాంటులమీద ఆధారపడి ఉందనీ, ఏది ఏమైనప్పటికీ దానివిషయమై మద్రాసు ప్రభుత్వము తగినంతశ్రద్ధగా తగినంత పొదుపుతోతో పరిశీలింపగలదనీ హామీ ఇచ్చారు. రాజగోపాలాచారిగారనీ తమరూ అభినందించిన ప్రజల రాజకీయచైతన్యాన్ని అభినందించారు!

నందికొండ ప్రాజెక్టు గురించి మంత్రిగారు వివరిస్తూ ఈ ప్రదేశం చాల పెద్దదనీ, ఈ ప్రదేశం మద్రాసు ప్రభుత్వమే కాక కేంద్రప్రభుత్వం వారి ఆధీనంలో ఉందనీ, ఈ ప్రదేశం మద్రాసు

పంచవర్ష పథకంలో వంశధారా ప్రాజెక్టు

ఆముదాలవలస పంచాయతీ బోర్డు విజ్ఞప్తి

శ్రీకాకుళం, ఏప్రిల్ 30 ఆముదాలవలస పంచాయతీబోర్డు సభ్యులు, యీ నెల 24 వ తేదీన శ్రీ బొడ్డుపల్లి రాజారావుగారి అధ్యక్షతన సమావేశమై, వంశధారా ప్రాజెక్టును పంచవర్షప్రణాళికలో చేర్చాలని ప్లానింగు కమీషనును, అర్థించుటకు తీర్మానించారు.

మద్రాసు ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము యిప్పుడు రూపుదిద్దుతున్న పంచవర్షప్రణాళికలో వంశధారా ప్రాజెక్టుకు సంబంధించిన దస్త్రాన్ని మద్రాసు ప్రభుత్వం త్వరగా పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు

శ్రీ గిరిగారి వాయకత్వాన శ్రీకాకుళం జిల్లాలోని పార్లమెంటు సభ్యులు, మద్రాసు శాసనసభా సభ్యులు, వంశధారాప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని, ఫ్లోస్లాకమిటీకి విజ్ఞాపనను సమర్పించడానికి, పంచాయితీబోర్డు వారు అభినందించి బలపరచారు

ఆముదాలవలస రైల్వే స్థలంలో రోడ్డు వేయించాలని, ఓవర్ బ్రిడ్జి కట్టించాలని, రైల్వే అధికారులనూ శ్రీకాకుళంనుంచి ఆముదాలవలసకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే విషయమై ప్రత్యేకంగా ఒక మెయిన్ కనెక్షన్ పెట్టించాలని, టూరిస్టు బంగళా స్కీములను మొదటి మూడేండ్లలో శ్రీకాకుళంజిల్లాకు విస్తరింపచేయాలని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు. (స్వ వి)

ఆడిప్రాజెక్టు తక్షణ నిర్మాణం

ప్రొద్దుటూరు పౌరసభ తీర్మానం

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 28: కృష్ణా పెన్నాడు ప్రాజెక్టు ప్రథమదశలో నిర్మాణం మూలంగా కడప, కర్నూలు జిల్లాలకు తీరని నష్టం కలుగుతుంది గనుక, ప్రభుత్వం కృష్ణా పెన్నాడు ప్రాజెక్టు నిర్మాణ ప్రథమదశలో కడప కర్నూలుజిల్లాలో శాశ్వతక్షామ నివారణకు గండికోట ప్రాజెక్టు నిర్మాణం చేయాలని విన్న విక్కడ ఆర్ వారాయణరావుగారు యేర్పాటుచేసిన బహిరంగసభలో కలుపుకు ప్రసంగించారు యీపథకానికి పట్టణంలోని పెద్దలందరూ హాజరైనారు ప్రస్తుతి ఏర్పాటు ప్రకారం గండికోట నిర్మాణం మూలంగా కడపజిల్లాలో చాలా భాగం రూపుమాసి పోతుందని అభిప్రాయం వెలిబుచ్చారు

హోమ్ శిలబద్ధ కట్టే ఆనకట్టను ప్రస్తుతం ప్రణాళికలో విరమించి పంగం దగ్గర ఆనకట్ట కట్టినచో కడపజిల్లాలో ఎక్కువభాగం మునిగిపోదని, పగం ఆనకట్ట దగ్గరనుంచి మద్రాసుకు నీరు మరలించవచ్చునని కొందరు తమ అభిప్రాయం వెలిబుచ్చారు

మే లో కడప కర్నూలు జిల్లా ప్రజాప్రతినిధులను ఒక కాన్ఫరెన్సుకు ఆహ్వానించి కృష్ణాపెన్నాడు ప్రాజెక్టు ప్రథమదశ నిర్మాణం గురించి చెడ్డలు చర్చించి,ప్రథమ దశలో కాయలసీమకు శాశ్వతి క్షామనివారణకు గండికోట ప్రాజెక్టును నిర్మించమని ప్రభుత్వాన్ని కోరుటకు తీర్మానించారు

ఆర్, వారాయణరావుగారు అధ్యక్షులుగ ఉప్పల పాటికొండారెడ్డి, పానేం యర్రమురెడ్డిగార్లు ఉపాధ్యక్షులుగ జారాయణ సుబ్బరామయ్యగారు కోశాధికారిగ, గెల్వరాజు కృష్ణమూర్తి, గబ్బిరెడ్డి చిన్నవారాయణరెడ్డిగార్లు పంయుక్త కార్యదర్శులుగ యింకను గ్రామపెద్దలు కొంతమందిని కలిపి ఆహ్వాన సంఘమును ఎన్నుకొన్నారు.

ప్రత్యేకసంఘ సభ్యులు విన్న పనూ మేరకై మహాసభ గురించి చర్చలు జరిపారు మహాసభ బహుశః మే నెల ఆఖరివారంలో జరుగుతుంది

స్థానిక మునిసిపల్ పాలకవర్గం తమకు మంజూరు అయినప్పటికీ యూనిఫారము, ఎక్కువ వేతనములు యివ్వనందున యీ నెలాఖరు వరకూ ఆగి పైపొరకార్యము లివ్వనిచో సమ్మె చేయనిశ్చయించినట్లు రూఢిగా తెలుస్తున్నది (స్వ వి)

పెట్రోలు టాంకుల్లో అగ్నిప్రమాదం

14 మందికి గాయాలు: ఇద్దరి మరణం

బీదర్, మే 1 కొద్దిరోజులక్రిందట 5 లక్షల పెట్రోలు, నూనె టాంకులు ఆకస్మాత్తుగా విస్ఫంటుకొన్న సందర్భంలో 14 మంది గాయపడ్డారు గాయపడ్డవారిని బీదర్ హెడ్ క్వార్టర్సు ఆసుపత్రికి తెచ్చారు అందులో ఇద్దరు ఆసుపత్రిలో చనిపోయారు మరి యిద్దరు ఇంకా ప్రమాదస్థితిలో ఉన్నారు తక్కినవారు క్రమేణ కోలుకొంటున్నారు ఈ అగ్నిప్రమాదానికి కారణమేమిటో ఇంకా తెలియలేదు.



ప్రథమాంధ్ర కోళ్ళప్రదర్శనాన్ని ప్రారంభించిన ఎస్ దత్తాగారు పన్యసించుట

ప్రథమాంధ్ర కోళ్ళ ప్రదర్శనమునకు హాజరైన ప్రతినిధులు అధ్యక్షులు శ్రీమాగంటి బాబినీడుగారు ప్రారంభకులు డా ఎస్ దత్తాగారు

'నందికొండ, సిద్ధేశ్వరం ప్రాజెక్టులను పంచవర్షప్రణాళికలో చేర్చాలి'

నందికొండ ప్రాజెక్టు మహాసభ తీర్మానాలు

మాచెర్ల, ఏప్రిల్ 26 నందికొండ ప్రాజెక్టు మహాసభ మొన్న విద్వత్కవి వాలిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగింది చాపలమడుగు రామయ్యచౌదరి (యం పి), వై వి కృష్ణారావు, కోవి రామయ్య చౌదరి (ఎం ఎల్ ఎ), యస్ వి యల్ నరసింహం (ఎం పి), వి రామకోటేశ్వరరావు, జి యల్లమందారెడ్డి (ఎం ఎల్ ఎ), పాపిరెడ్డి కాశిరెడ్డి (ఎం ఎల్ ఎ), యం మూలకొండయ్య (ఎం ఎల్ ఎ), పి వి శివయ్య (ఎం ఎల్ ఎ) మొదలయిన ప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు

మధ్యాంధ్రకు కృష్ణనీటిని పారింపజేయాలని చాలకాలంగా ఆందోళన చేస్తున్న మార్కాపురం వాస్తవ్యులు వారణాశి వెంకటకృష్ణగారు మహాసభను ప్రారంభించారు తాము చాలకాలంగా కొత్తకనుమ స్కీముకొరకు ఆందోళన చేస్తూ వచ్చామని యుయిప్పుడు నందికొండ ప్రాజెక్టు స్కీమునుగూర్చి విపులంగా తెలుసుకొనినతరువాతి, మధ్యాంధ్ర నీటికరువును తీర్చగలిగినది నందికొండ ప్రాజెక్టేనని గ్రహించామనీ, యీ స్కీము చాలకులభిన్నమనియు, ఆంధ్రులంతా దీనికై ఐక్యకృషిచేసి పాధించాలని వారు అన్నారు సిద్ధేశ్వరమువద్ద ఆనకట్టకట్టి కడప కర్నూలుప్రజలకుకృష్ణనీటిని ఉపయోగించవచ్చునని సూచించారు

అధ్యక్షోపన్యాసం

అధ్యక్షుడు తెలంగాణా, పర్గాదు, రాయలసీమ జిల్లాలలో 47 లక్షల యకరాలు పారుచేయగలిగినది నందికొండ ప్రాజెక్టు స్కీమేనన్నారు కృష్ణాపెన్నాడు స్కీములకంటె రాయలసీమ జిల్లాలకు ఏమీ లాభించదనీ, ప్రభుత్వం అందవాలనుఎప్పటికప్పుడు మార్చుచున్నదనీ మొదటి అందవాలో 78 కోట్ల ఖర్చుతో 25 లక్షల యకరాలు పారుచేయబడునవనియు తరువాతి కొన్నాళ్లకు ఇచ్చిన అందవాలో 180 కోట్ల రూపాయల ఖర్చుతో 86 లక్షల యకరాలు పారుచేయవచ్చునని యు, మార్చి 28 న యిచ్చిన అందవాలో 185 కోట్ల రూపాయల ఖర్చు 42లక్షల యకరాలు పారు చూపెడుతున్నారనీ అన్నారు యీ 42 లక్షల యకరాలలోను రాయలసీమ జిల్లాలలో 6½ లక్షల యకరాలు మాత్రమే పారుచేయబడునవనియు మిగతా పారు అంతా అరవదేశములో నేనవనియు తెలియజేశారు కృష్ణా-పెన్నాడులనవకర్నూలుజిల్లాలో 95 గ్రామాలు, 5446 యకరాల పల్లపు నేల, ఒకలక్ష యకరాలకు పైగా మెట్ట పొలం మునిగిపోవుదనియు, కడప జిల్లాలో 116 గ్రామాలు, 12 వేల ఎకరాలు పలపు నేల, 52 వేలు మెట్ట, 4 వేలకుపైగా తోటలు మునిగిపోవునని తెలియజేశారు

నందికొండప్రాజెక్టు కులభ పాధ్యమనియు దీని అందవాలు హైదరాబాదువైపున తీసుకొన్నారనియు, సముద్రమట్టానికి 560 అడుగుల ఎత్తులో కాలువలు ప్రవహించునవనియు వివరములు తెలిపినారు హైదరాబాదు వైపు కాలువ నుంకుశలనుండి అలవాలయిప్రబహించట్టం, తిగకమల్ల, కొక్కిరేణిగుండా తిరువూరు తాలూకాలోనుండి పోలవరం చేరునవనియు, కుడివైపుకాలవ అశ్మహూరు, పకిరెల్లు, వెల్లటూరు, రామసముద్రం, త్రిపురాంతకమీదుగా కథంపాడు, మార్కాపురంవైపుగానడిచి పోమశీల చేరునవనియు వివరించారు గుంటూరు జిల్లాలో మెట్టతాలూకాలు, కర్నూలు జిల్లాలో మార్కాపురం,కంభంతాలూకాలు, నెల్లూరుజిల్లాలో దర్శి, పొదిలి కనిగిరి, కందుకూరు, ఉదయగిరితాలూకాలు, కడపజిల్లాలో బద్వేలుతాలూకాకు సస్యశ్యామలం చేయునని చెప్పినారు నీటిమునకవల్ల గ్రామాలుగాని, పంటభూములుగాని నష్టపడ నవియు మొత్తం విశాలాంధ్రలో 47 లక్షల ఎకరాలు పారుచేయవచ్చు నవియు, 24 లక్షల టన్నులపంట లభించునవనియు, 2 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి తీయవచ్చునవనియు విపులీకరించారు అందుకు వెంటనే అందరం కలసి నందికొండప్రాజెక్టు సంఘంఒకటి యేర్పడి నిరంతరం ఆందోళనచేసి కేంద్రప్రభుత్వంవద్దకు రాయబారంపెళ్ళి సాధించవలసి యున్నదన్నారు

వై వి కృష్ణారావుగారు రాయలసీమ పేరుతో కృష్ణా - పెన్నాడు స్కీముద్వారా కృష్ణనీటిని దక్షిణానికి తరలించ ప్రయత్నించుచున్న ప్రభుత్వపు కుట్రను ఆంధ్రులంతా ఏకమై భగ్నం చేయాలన్నారు ఆంధ్రులంతా ఐక్యమై నందికొండ, సిద్ధేశ్వరం ప్రాజెక్టులను పంచవర్షప్రణాళికలో చేర్చుటకు ఆందోళన చెయ్యాలన్నారు హులాగు జరగాలాగా కొనుంచి ప్రతిధిగా వచ్చిన పి రామకోటేశ్వర రావుగారు కృష్ణకు అవలి వొడ్డునవున్న తెలంగాణాలో ఆహారసమస్య తీవ్రంగా వున్నదనియు, అయినప్పటికీ ప్రభుత్వం ఆహార కొరతను తీర్చి ప్రయత్నాలు తీవ్రంగా చేయడంలేదనీ అన్నారు తెలంగాణా ప్రజలు, యూనియన్ ఆంధ్రులు తీవ్రంగా ఐక్యంగా ఆందోళన చేయవలసి నందికొండ ప్రాజెక్టు సాధించుకులభము కాదన్నారు పాలుట్ల సుబ్బారావుగారు (త్రిపురాంతకం) నీ పి రామస్వామి అయ్యరు కాలం నుంచి ఆంధ్ర దేశంలోని ప్రాజెక్టుల విషయంలో సుదాసు ప్రభుత్వం చూపిన పక్షపాతాన్ని ఎత్తిచూపారు. యల్లమందారెడ్డి కోవి రామయ్య చౌదరిగార్లు నెల్లూరుజిల్లా వాసులంతా నందికొండ ప్రాజెక్టు సాధనలో తీవ్రకృషి చేయగలరని హామీ ఘోషించారు మర్రెడ్డి (పొదిలి), జి కె రామయ్య (దర్శి), కొల్లా కృష్ణమూర్తి డాక్టరు లక్ష్మయ్య (నాగులవరం), పంగోలు కాపవర్గ సభ్యులు మాల కొండయ్యగార్లు తమ తమ తరఫులలో పాల్గొన్నారు అటుపిమ్మట యీ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది

తీర్మానం

"రాయలసీమ జిల్లాలు, గుంటూరు నెల్లూరు, కర్నూలు మధ్యాంధ్ర ప్రాంతము తరచు కరువు కాటకాలకు గురియగుచున్నది. యీ భాగం చాల వెనకబడి యున్నది యీ ప్రాంతాల భూమికి కృష్ణ నీటిని సప్లయి చేయడం చాల అవసరము

"కాని మద్రాసు ప్రభుత్వం కృష్ణా పెన్నాడు స్కీము తలపెట్టి కృష్ణనీటిని తీరవాసుల ప్రయోజనాలకు లేకుండా దక్షిణానికి తరలించుకపోజూచుచున్నది యీ విధంగా కృష్ణా-పెన్నాడును నిర్మించడమంటే ఉత్తరాంధ్రతీరవాసుల ఇంకా ప్రాజెక్టును కృష్ణ నిర్మించుటకు వీలుండదు కాబట్టి ఆంధ్రుల ముక్త కంఠంతో కృష్ణా - పెన్నాడును వ్యతిరేకిస్తున్నారు.

"యీ ప్రజాభిప్రాయాన్ని రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు గమనించాలని కృష్ణా-పెన్నాడు స్కీమును ఆపివేసి, కడప కర్నూలు జిల్లాలకు ఉపయోగపడేవిధంగా సిద్ధేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని, గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల మధ్యాంధ్ర భాగానికి, కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాలలోని మెట్ట ప్రాంతాలకున్నా, కరువు కష్టాలు, కడపజిల్లాలో బద్వేలుతాలూకాకు సస్యశ్యామలం చేయునని చెప్పినారు నీటిమునకవల్ల గ్రామాలుగాని, పంటభూములుగాని నష్టపడ నవియు మొత్తం విశాలాంధ్రలో 47 లక్షల ఎకరాలు పారుచేయవచ్చు నవియు, 24 లక్షల టన్నులపంట లభించునవనియు, 2 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి తీయవచ్చునవనియు విపులీకరించారు అందుకు వెంటనే అందరం కలసి నందికొండప్రాజెక్టు సంఘంఒకటి యేర్పడి నిరంతరం ఆందోళనచేసి కేంద్రప్రభుత్వంవద్దకు రాయబారంపెళ్ళి సాధించవలసి యున్నదన్నారు

వై వి కృష్ణారావుగారు రాయలసీమ పేరుతో కృష్ణా - పెన్నాడు స్కీముద్వారా కృష్ణనీటిని దక్షిణానికి తరలించ ప్రయత్నించుచున్న ప్రభుత్వపు కుట్రను ఆంధ్రులంతా ఏకమై భగ్నం చేయాలన్నారు ఆంధ్రులంతా ఐక్యమై నందికొండ, సిద్ధేశ్వరం ప్రాజెక్టులను పంచవర్షప్రణాళికలో చేర్చుటకు ఆందోళన చెయ్యాలన్నారు హులాగు జరగాలాగా కొనుంచి ప్రతిధిగా వచ్చిన పి రామకోటేశ్వర రావుగారు కృష్ణకు అవలి వొడ్డునవున్న తెలంగాణాలో ఆహారసమస్య తీవ్రంగా వున్నదనియు, అయినప్పటికీ ప్రభుత్వం ఆహార కొరతను తీర్చి ప్రయత్నాలు తీవ్రంగా చేయడంలేదనీ అన్నారు తెలంగాణా ప్రజలు, యూనియన్ ఆంధ్రులు తీవ్రంగా ఐక్యంగా ఆందోళన చేయవలసి నందికొండ ప్రాజెక్టు సాధించుకులభము కాదన్నారు పాలుట్ల సుబ్బారావుగారు (త్రిపురాంతకం) నీ పి రామస్వామి అయ్యరు కాలం నుంచి ఆంధ్ర దేశంలోని ప్రాజెక్టుల విషయంలో సుదాసు ప్రభుత్వం చూపిన పక్షపాతాన్ని ఎత్తిచూపారు. యల్లమందారెడ్డి కోవి రామయ్య చౌదరిగార్లు నెల్లూరుజిల్లా వాసులంతా నందికొండ ప్రాజెక్టు సాధనలో తీవ్రకృషి చేయగలరని హామీ ఘోషించారు మర్రెడ్డి (పొదిలి), జి కె రామయ్య (దర్శి), కొల్లా కృష్ణమూర్తి డాక్టరు లక్ష్మయ్య (నాగులవరం), పంగోలు కాపవర్గ సభ్యులు మాల కొండయ్యగార్లు తమ తమ తరఫులలో పాల్గొన్నారు అటుపిమ్మట యీ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది

తీర్మానం

"రాయలసీమ జిల్లాలు, గుంటూరు నెల్లూరు, కర్నూలు మధ్యాంధ్ర ప్రాంతము తరచు కరువు కాటకాలకు గురియగుచున్నది. యీ భాగం చాల వెనకబడి యున్నది యీ ప్రాంతాల భూమికి కృష్ణ నీటిని సప్లయి చేయడం చాల అవసరము

"కాని మద్రాసు ప్రభుత్వం కృష్ణా పెన్నాడు స్కీము తలపెట్టి కృష్ణనీటిని తీరవాసుల ప్రయోజనాలకు లేకుండా దక్షిణానికి తరలించుకపోజూచుచున్నది యీ విధంగా కృష్ణా-పెన్నాడును నిర్మించడమంటే ఉత్తరాంధ్రతీరవాసుల ఇంకా ప్రాజెక్టును కృష్ణ నిర్మించుటకు వీలుండదు కాబట్టి ఆంధ్రుల ముక్త కంఠంతో కృష్ణా - పెన్నాడును వ్యతిరేకిస్తున్నారు.

"యీ ప్రజాభిప్రాయాన్ని రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు గమనించాలని కృష్ణా-పెన్నాడు స్కీమును ఆపివేసి, కడప కర్నూలు జిల్లాలకు ఉపయోగపడేవిధంగా సిద్ధేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని, గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల మధ్యాంధ్ర భాగానికి, కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాలలోని మెట్ట ప్రాంతాలకున్నా, కరువు కష్టాలు, నల్లకొండ జిల్లాలకున్నా ఉపయోగకరమైనదిగా నందికొండ ప్రాజెక్టును హైదరాబాదు ప్రభుత్వంతో కలసి వెంటనే నిర్మించాలని యీ మహాసభ మద్రాసు ప్రభుత్వాన్ని కోరుచున్నది యీ కోరికను ప్రభుత్వం పంచవర్షప్రణాళికలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమయినది

"మద్రాసు సర్కారికి కాకలసిన నిటిని నందికొండ ప్రాజెక్టునుంచి సరఫరా చేయవచ్చునని యీ మహాసభ అభిప్రాయ పడుచున్నది"

"ఆంధ్ర ప్రజాభిప్రాయాన్ని గమనించకుండా కృష్ణా-పెన్నాడు స్కీము నిర్మించక బూనుకుంటే తీవ్ర పరిణామాలకు,కుమ్మలితాలకు దారితీస్తుందని యీ మహాసభ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించుచున్నది"

మహాసభకు వచ్చిన ప్రతినిధులంతా జనరల్ బాడీగా యేర్పడి, వివిధ సంస్థలలో వుండి పనిచేయుచున్న యీ క్రింది వారిని కార్యనిర్వాహక వర్గంగా యెన్నుకున్నారు రాపలమడుగు రామయ్యచౌదరి (ఎం పి)గారు అధ్యక్షుడు వై వి కృష్ణారావు, కోవి రామయ్యచౌదరి, వి ఆర్ జి కె యం ప్రసాద్, పాలడుగు రామకోటేశ్వర రావుగార్లును ఉపాధ్యక్షులు, వాలిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రధాన కార్యదర్శి, కుమారబాబు అదం, వారణాశి వంకటకృష్ణమూర్తి, జి యల్లమందారెడ్డి, దరువూరి వీరయ్య, ఎం పాగిరెడ్డిగార్లు సహాయ కార్యదర్శులు

నందికొండ ప్రాజెక్టును గూర్చి కేంద్ర ప్రభుత్వంతోను, ప్లానింగు కమీషనుతోను, మద్రాసు ప్రభుత్వంతోను జరిపించుటకుగాను రెండు రాయబారవర్గములు ఏర్పాటుచేశారు

ఆ రాత్రి మాచర్ల వీరభద్రస్వామి దేవాలయంవద్ద గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది ప్రముఖుల ప్రసంగాల తరువాత బుర్రకథ చెప్పబడినది

క్రొత్తగా ఏర్పడిన కార్యవర్గం రాత్రికి సమావేశమయి కేంద్ర ఆఫీసు బెజవాడలో రాష్ట్ర రైతు సంఘం ఆఫీసులో ఉండుటకుతీర్మానించారు మే నెల రెండవ వారంలో సిద్ధేశ్వరం, నందికొండ ప్రాజెక్టు దిశో ప్సిత మగు గ్రామ గ్రామాన జరపాలనీ, నిరాశాలు పనూలు చేసి కేంద్ర ఆఫీసుకు పంపించాలనీ ఆంధ్రప్రజలకు విజ్ఞప్తిచేశారు

కృష్ణాజలాల వినియోగం

భక్తవత్సలంగారి ప్రకటనపై విమర్శ

బాపులపరం, ఏప్రిల్ 26: కంచికొండ ప్రాజెక్టు సంఘఅధ్యక్షుడు కోనూరి కన్నయ్య గారిల్లా వారాయలోగడ పబ్లిక్ వర్క్స్ మంత్రిగా వున్న ఎం భక్తవత్సలంగారు కృష్ణా పెన్నాడు ప్రాజెక్టుకు ఆంధ్రుల ప్రాతికూల్యం గురించి ఒక వివేఖరితో మాట్లాడుతూ ఇల్లా అన్నారు నిజానికి కృష్ణలోని విశేష జలాలలో చాలా స్వల్పభాగం మాత్రమే మద్రాసుకు వస్తుంది అందులో ఇరకాతస్కృత భాగం మద్రాసు ఆకరానికి నుంచిపోగా దొరుకుతుంది కృష్ణా పెన్నాడు ప్రాజెక్టును తలపెట్టడంలో ప్రధానోద్దేశం కృష్ణా జిల్లాలలో ఆంధ్రులకు వ్యాయం గా చెందవలసిన భాగానికి భంగం కలగకుండా, బంగాళాఖాతంలోకి వృథాగా వెళ్ళిపోతున్న విశేష జలాల నుంచి ఇతర సమీప జిల్లాలకు ప్రయోజనం కలిగించడమే

ఈ దిగువ సంగతులు గమనిస్తే భక్తవత్సలంగారి పలుకులలోని నిజాలు వెల్లడి అవుతాయి 1951 జూలైలో న్యూఢిల్లీలో కృష్ణా జలాల వినియోగం గురించి ఒక అంతర్రాష్ట్రీయ సమావేశం జరిగింది అప్పుడు మద్రాసు, బొంబాయి, మైసూరు, హైదరాబాదు రాష్ట్రాలు చేసుకొన్న ఒడంబడిక ప్రకారం కృష్ణ నీటిలో మద్రాసు రాష్ట్రం 470 వేల మిలియన ఘనపుటడుగులను మాత్రమే వినియోగించుకోవాలి ఈ నీరు 85 లక్షల ఎకరాలలో పరిపంటకు మాత్రమే సరిపోతుంది కృష్ణా పెన్నాడు ప్రాజెక్టు క్రింద పారుకు రాగల భూమి అంతగా 86 లక్షల ఎకరాలు అంటే కృష్ణలో మద్రాస్ వాడుకోగల నీరు అంతా ఈ ప్రాజెక్టు క్రిందికి పోతుందన్నమాట కృష్ణా నదీ లోయలోని ప్రజల ప్రయోజనార్థం మరొక ప్రాజెక్టు క్రిందికి ఒక్క బొట్టు అయినా వుండదు

భక్తవత్సలంగారికి ఇది తెలిసినదే అయినా కృష్ణలోని విశేష జలాలలో కొద్ది భాగం అనీ, ఆంధ్రులకు న్యాయంగా చెందవలసిన భాగానికి భంగం లేకుండా అనీ అన్నారు అట్లా అనడం ప్రజలలో అపోహలు కలిగిస్తుంది అంతేకాక కృష్ణానదీలోయ ప్రజలకు అన్యాయం కలగచేస్తుంది

దీనిని బట్టి కృష్ణానదీ లోయ ప్రజల అవసరాల తీరగా అంగాళాఖాతంలోకి వృథాగా పోయేందుకు నీరు వుండదన్నది సత్యం అనలు మద్రాసు రాష్ట్రానికి గల 470 వేల మిలియన్ ఘనపుటడుగుల నీరు కూడా కిష్టేశ్వరం నందికొండ ప్రాజెక్టుల క్రింది కృష్ణా నదీలోయ ప్రజల అవసరాలన్నీ తీర్చటానికి సరిపోదేమో అని అనిపిస్తుంది.

హిందీపరీక్షా ఫలితాలు

ప్రాథమిక (ఆంధ్ర)

దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి యాజమాన్యాన ఈ మధ్య జరిగిన పరీక్షలలో జరిగిన ప్రాథమిక పరీక్షలలో యీ దిగువ నెంబర్లవారు ఉత్తీర్ణులైనారు

మొదటి తరగతి 14 18 28 26 28 29 48 70 96 90 99 108 21 28 32 34 35 46 59 78 74 78 79 81 82 86 87 88 92 93 219 21 24 89 327 29 30 40 41 64 78 75 78 టు 80 92 96 402 5 18 19 20 30 33 34 58 70 71 78 79 521 36 44 46 52 65 620 29 39 45 టు 47 51 55 57 69 83 94 708 9 11 12 17 18 28 58 55 64 టు 67 70 టు 74 76 టు 80 800 93 945 57 70 78 77 98 1009 86 1101 24 35 93 1204 1802 8 7 18 28 33 36 టు 39 1428 36 98 1517 51 81 1602 11 31 35 41 60 76 82 84 85 88 1720 72 98 1803 9 13 51 53 65 66 72 1895 1931 72 92 99 2006 9 30 31 35 36 40 53 65 71 టు 78 77 83 84 87 90 93 2111 20 28 టు 35 34 35 44 46 90 99 2200 10 11 24 58 67 79 2301 3 6 11 12 15 17 19 20 54 61 65 66 73 83 86 87 89 2404 6 7 20 27 50 55 60 90 2500 12 16 27 28 34 36 37 42 46 56 68 75 83 87 90 97 2608 49 69 73 78 92 99 2715 28 25 37 40 41 68 77 82 85 86 94 2804 6 58 61 76 2917 18 45 57 3003 8 11 54 57 60 78 86 టు 89 3116 34 40 51 62 67 70 78

తర్వాత అధ్యక్షుడు ఉపన్యసిస్తూ ప్రభుత్వంవారు ఎన్ జి ఓల తీరి ధర్మాల విషయంలో సెంట్రల్ పే కమిషన్ వారి శిఫారస్సులను అమలు జేయాలన్నారు. భారత రాజ్యాంగ విధానం ప్రతిపాదనికి సంక్రమించిన ప్రధాన హక్కులకు అనుగుణంగా ఉండేటందు ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నియమాలను మార్చాలన్నారు. ముఖ్యంగా వారికి తెలుగుజిల్లా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల రిజర్వ్ కార్యక్రమ మహాసభ ఈ సమయమందు ఎన్ జి ఓ.ల ముఖ్య భారం తగ్గించేందుకు వారికి 8 నెలల జీతం బోనస్సుకింద యివ్వాలనీ కోరారు. ఇంటిఅద్దెల అలవెన్సు కనీసం రూ 15 కు తగ్గనిపద్ధతిని, జీతం పైన 100కి రు 10 చొప్పున ఏర్పాటుచేయాలని మునిసిపల్ ఏరియాలలోనూ, యితర ప్రదేశాలలోను ఒకేఅలవెన్సు యివ్వాలనీ కోరారు.

ఎన్ జి ఓ.ల అప్రోనిటీయేషను పేరుమార్చి సివిల్ సర్వీస్ అసోసియేషన్ అని పేరు పెట్టవలసిందిగా కార్యనిర్వాహక సంఘానికి సూచించారు. జూడిషియల్ శాఖ సైపిస్టులకు మరి యింత అద్దె అలవెన్సు యివ్వాలని కోరారు.

ఈ క్రింద వారు సూచిన కార్యనిర్వాహకులుగా నియమింపబడ్డారు. అధ్యక్షుడు ఎం. కనకరాజుగారు అసోసియేట్ అధ్యక్షుడు గరికపాటి వెంకటేశ్వరరావుగారు ఉపాధ్యక్షులు, ఎం. రాజరత్నంగారు కార్యదర్శి టి. వి. ఎస్ ప్రసాద్‌గారు సహాయ కార్యదర్శి కె. వెంకటేశ్వరరావుగారు కోశాధికారి కె. శ్రీరాములుగారు

సమావేశానంతరం అల్పాహారవిందు కాటేకల ప్రదర్శనం జరిగాయి.

బొడ్డు పైడన్న హైస్కూలు

ఎలిశెట్టి వెంకటస్వామినాయుడు గారిచే 1000/- విరాళం

విజయనగరం, ఏప్రిల్ 30: స్థానిక బొడ్డు పైడన్న మెమోరియల్ హైస్కూలు రజతోత్సవాలు ఈనెల 28, 29, 30 తేదీలలో వైభవంగా జరుపబడినవి. మొదటిరోజున డివిజనల్ స్కూల్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. రంగారావు పాయసుగారు, రెండవ రోజు పురపాలక సంఘాధ్యక్షులు, హైస్కూలు భవనదాత అయిన శ్రీ బొడ్డు శ్రీ రామస్వామి, మూడవ రోజున పెద్దకి పల్లి మేజిస్ట్రేటు శ్రీ చింతలపూడి అంజనీకుమార్ గారిలు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ యుతులు కె. ఆర్. శ్రీనివాసయ్యంగార్, పెరుమాళ్లపాడ పరదంగం పంతులు, ఆమ్ముల్లమడక మాధవరాయ శర్మ, శ్రీమతి సూటూరి కమలాంబగారు మొదలగు విద్యావేత్తలు పాల్గొని ప్రసంగించారు. 1926 లో స్థాపింపబడినప్పటి నుండియూ నేటి వరకూ ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తున్న శ్రీ ఉపద్రష్ట, సూర్యనారాయణగారు పాఠశాల చరిత్రలో వివిధ ఘట్టాలనూ వివరించి చెప్పారు. విద్యార్థులలో జరిపిన పోటీలలో నెగ్గినవిద్యార్థులకు శ్రీయుతులు ఎస్. ఆర్. రాజరత్నం గారు బహుమానాలు పంచారు. ఈ సందర్భంలో ఆశీర్వాదాలు, వాటికా ప్రదర్శనలు కూడా జరిగాయి. ఈ రజతోత్సవాల సందర్భంలో స్థానిక ప్రముఖులయిన శ్రీ ఎలిశెట్టి వెంకటస్వామినాయుడు గారు పాఠశాలకు రూ (పదివేలు) యాభై విరాళంగా ఇస్తూ, ఈ విధి పైకెత్తి పట్టితో బ్రాహ్మణ, తెలుగు, కొప్పుకులస్తులకు మంగళ విద్యార్థులకు పటభద్రులుకనకరూ ఉచిత వేతనం తీసుకునలసిందిగా కోరినారు. రజతోత్సవసంఘ కార్యదర్శి శ్రీ వేదుల జగన్నారాయణగారి సుదీర్ఘవందన సమర్పణతో ఉత్సవాలు ముగిశాయి.

విజయవాడ రేడియో

గుంటూరులో శ్రోతల సభ తీర్మానాలు

గుంటూరు, ఏప్రిల్ 26: స్థానిక రేడియో శ్రోతల సభ ఒకటి నిన్న జడింపల్లి లక్ష్మీనరసింహారావు (ఎం ఎల్ ఎ) గారి అధ్యక్షతను జరిగింది. వింజమూరి శ్రీనివాసాచారిగారు ఏర్పాటు చేసిన ఈ సభలో పలువురు విజయవాడ రేడియో స్టేషను కార్యక్రమాన్ని, ప్రభుత్వం యీ స్టేషనుయొడల చూపుతున్న అశ్రద్ధనూ తీవ్రంగానిందించారు.

పర్వతనేని వీరయ్య చౌదరిగారి ప్రార్థనానంతరం, అధ్యక్షుడు యిది ప్రచారయోగమనీ, రేడియో శ్రోతలు ముఖ్యంగా సంగీతవిద్వాంసులు, కళాకేతులు సంఘము లేర్పాటుచేసుకొని, ప్రచారం చేసుకోవాలనీ అన్నారు. శ్రోతల శాస్త్రీయసంగీతాన్ని అర్థం చేసుకొని ఆనందించడం నేర్చుకొని తమ అభిప్రాయాలను రేడియోవారికి తెలియజేయటంద్వారా విద్వాంసులకు ప్రోత్సాహం యివ్వాలన్నారు.

శ్రీనివాసాచారిగారు యిట్లా ప్రసంగించారు:

విజయవాస్టేషన్ వెంటనే ప్రజలకు యిష్టమైనదిగా, శక్తివంతమయినదిగా రూపొందితేగాని ఆంధ్రులకు తగిన గౌరవం లభించదు. ఈ స్టేషను యిప్పుడు చాలవరకు రిలేయింగు స్టేషనుగా వుంటోంది. దీనివల్ల ఆంధ్రులకు చాల అన్యాయం జరుగుతున్నది. మన విద్వాంసులకు తగిన ప్రోత్సాహం దొరకటంలేదు. రిలేయింగు కంటే మూవ్ శే మనవారికి ఎక్కువ అవకాశం దొరుకుతుంది. కొత్తగా వచ్చిన 'ఆడిషన్'కు పల్లెటిచ్చిన తీరు చాలా, వారి ఆడిషన్ సంతృప్తికరంగా వుండకపోతే, ఏ విషయంలో వారిలో లోపం వుందో, ఎందువల్ల సంతృప్తికరంగా లేదో వారికి చెంటనే తెలపాలి లేకపోతే, మరొకవిధ్యాంసుడు వారు ఆలాపం లేకుండా ప్రయత్నించి 'ఆడిషన్'లో నెగ్గేఅవకాశం వుండదు. కార్యక్రమంలో పాల్గొనుటకు పలు కారణములు తగిన ప్రతిభ వున్నవారు తగిన వసతి సదుపాయాలు లేక చాల బాధపడుతున్నారు. ముఖ్యంగా స్త్రీలు చాల అవస్థలు పడుతున్నారు. వారికి తగిన వసతి అవకాశాలు కల్పించటం చాల అవసరం. ఎవరైనా పెద్దమనుష్యులు రేడియో అధికారులకు అడుగుగాని, రేడియో ఉద్యోగులు కొరకుగాని స్టేషనుకు విశ్రమించుట వారి సలహాలనుగాని, అభ్యర్థనలనుగాని సంతృప్తికరంగా లేకపోతే మాకు పరిచయలేని అంశములను వివరించుటకుగాని ఒక విజిటర్సుబుక్కు వుండాలి. ఇప్పుడున్న 'టైమ్‌సిగ్నల్' కేవలం విజాతీయమైనది. దుఃఖకర ప్రధానమైనది. దానిస్థానే జాతీయమైన పుల్లాపకరమైన పద్యాలు వుంచాలి.

తిరువాతి ఇమ్ముని సమ్మాళ్ళారుగారు సాహిత్య సంబంధమైన కార్యక్రమం తక్కువగా యున్నదన్నారు. రికార్డు ప్రచార కార్యక్రమములు ఆంధ్రగాయకుల రికార్డు లేమయా ప్రచారం కావటంలేదనీ, అందుకు కారణం తెలియటంలేదనీ వారి రికార్డులు లేకపోతే, వారు ప్రోగ్రాములు ఇచ్చేటప్పుడు తమవి లేక వారిదగ్గరకూడా లేకపోయి వారిచే గానం చేయించి గాని రికార్డు చేసి, వాటిని ఉపయోగించాలన్నారు. శ్రీ మందపల్లి ఉపేంద్రశర్మగారు, రేడియో ప్రోగ్రాంలకు సాహిత్య విమర్శకులు గాని మరి యితర సాహిత్య కార్యక్రమములకు గాని గ్రామస్థుల కార్యక్రమంలో తప్ప అవకాశముండుటలేదనీ అందువల్ల రేడియోధాంవంటి జాతీయ సంగీతంతో పాటు సాహిత్యమునకుకూడ తగిన ప్రోత్సాహమివ్వాలనీ అన్నారు. పర్వతనేని వీరయ్యచౌదరిగారుమాటలాడ్డాక ఈక్రింది తీర్మానములు చేశారు: విజయవాడ రేడియో కేంద్రమును మరింత శక్తివంతి మయినదిగా చేయాలి వెంటనే రిలేయింగు కార్యక్రమం ఆపుచేయాలి విజయవాడ రేడియో సలహా సంఘంలో శ్రోతలసంఘములకు తగు ప్రాతినిధ్యమివ్వాలి స్టేషన్లో శిక్షణ పొందినవారు, సలహాలు ప్రాయుటకు ఒక పుస్తకం వుంచాలి. వివిధ స్థలములలో నిర్మితశాలములలో అనేక పర్యాయములు 'ఆడిషన్' తీసుకొనుటకు రేడియో అధికారులు పూనుకొనవలెను జాతీయ అభిరుచికి తగినట్లు రేడియో ప్రోగ్రాములు కొరకుగాని స్టేషనుకు విశ్రమించుటకుగాని వారి సలహాలనుగాని, అభ్యర్థనలనుగాని సంతృప్తికరంగా లేకపోతే కారణ

ప. గోదావరిజిల్లా కాంగ్రెసు కృషి

ఇంతవరకు 820 బ. ధాన్యం 1106 రొఖ్కం వసూలు

ఏలూరు, ఏప్రిల్ 26. రాయలసీమ క్షామనివారణనిధి నిమిత్తం ప. గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మూర్లూరి రంగయ్యగారు శ్రీ కాంగ్రెసు అధ్యక్షులు వి. కనకరాజు కార్యదర్శి, శ్రీ పం. రెడ్డియ్య గార్లు నడ్డగ్రామ పర్యటనతో యింతవరకూ 820 బ. ధాన్యం, రు 1106/- రొఖ్కం వసూలు చేశారు. దానిలో రు 1000/- యీవరకే రాష్ట్ర క్షామనివారణ సంఘానికి పంపబడింది.

ఏలూరు పట్టణంలో

శ్రీ రంగయ్యగారు యీనెల 22 నే ఏలూరు వడమరవీధిలో తగ్గింది విరాళాలు వసూలుచేశారు. శ్రీ కలగర పంచకటరత్నం రు 25/- శ్రీ కలగర పత్యిజారాయణ రు 20/- శ్రీ మతి కలగర తులశమ్మ రు 20/- శ్రీ జాస్తి శ్రీరాములు రు 10/- శ్రీమతి జాస్తి పత్యిపతిమ్మ రు 10/- మొత్తం రు 85/-.

శ్రీ కలగర రత్తయ్య 2 బ. ధాన్యం, శ్రీ కలగర వీరయ్య 1 బ, శ్రీ మతి కలగ పిచ్చమ్మగారు (లక్ష్మయ్యగారి భార్య) 2 బ, శ్రీ మతి సుశీల అన్నపూర్ణమ్మగారు 1 బ, శ్రీ కలగర పత్యిజారాయణగారు 1 బ, శ్రీ గారపాటి శ్రీ రామలుగారు 1 బ, శ్రీ మతి గారపాటి సీతారామమ్మగారు 1 బ, శ్రీ సుత భద్రయ్యగారు 1 బ, శ్రీమతి కలగర లక్ష్మమ్మగారు 1 బ మొత్తం 11 బ.

కాజులూరు గ్రామస్థుల సహాయం

కాకినాడ స్థానిక స్వయంసేవక సంఘం కాకినాడ కాపువారు రాయలసీమ సహాయకార్థ క్షామనివారణ నిధికై తరిపు క్షామనివారణకు విరాళాల సేకరణకోసం ఈనెల 23 తేదిసుగా కాజులూరు గ్రామం వచ్చిన కార్యదర్శి, ప్రజల అనేకమంది హరిజనులూడా విరాళాలిచ్చారు. మొత్తము గ్రామములో 8 బస్తాలధాన్యం 50 రూ. వసూలు చేసియిచ్చారు. (ఓ. వి.)

ఏలూరులో ఆర్ ఎస్ ఎస్ వసూళ్లు

ఏలూరు, ఏప్రిల్ 28 ఈ రోజున వరకు ఏలూరుపట్టణమున రాయలసీమ సహాయం నిమిత్తం స్థానిక స్వయంసేవకుల ఇల్లు ఇల్లుగా ఇంటింటికి తిరిగి పొగుచేసిన మొత్తములు: శ్రీ గుడిమెట్ల శేషగిరి రావుగారు 1 బస్తాధాన్యం, శ్రీ కె. యస్. శ్యామిగారు 1 బస్తాధాన్యం, శ్రీ కలపర్తి పట్టాభిరామయ్యగారు ½ బస్తాధాన్యం, శ్రీ గుడిమెట్ల కృష్ణమూర్తిగారు ½ బస్తాధాన్యం చిల్లర వసూళ్లు ½ బస్తాధాన్యం మొత్తం 3 బస్తాలు భిక్షగ్రహణవల్ల ఏలూరు పట్టణమున ప్రోగైనవియ్యం 8 బస్తాలు రొఖ్కం 850 రూపాయలు:

ఈ రోజునుండి పరిసరగ్రామాలకు ఇల్లు ఇల్లుగా బయలుదేరారు.

కందుకూరులో వసూళ్లు

క్షామనివారణ కమిటీ అధ్యక్షులు మిట్టపల్లి రాధాకృష్ణయ్యగారు, సంయుక్త కార్యదర్శులు ఎల్లా కలగోలచౌదరి, కటూరి కొండయ్యగార్లు మరియు కమిటీసభ్యులు ఆర్ వెంకయ్య, కె వెంకటరామారావు మొదలగువారు, కొంతమంది హైస్కూలు విద్యార్థులతో కలిసి, గ్రామములో ఇంటింటికి తిరిగి, విరాళాలుగ, యిప్పటివరకు రు 316-0-0 లు వసూలు చేశారు. ప్రథమ విరాళముగ వసూలునుండి రాయలసీమ క్షామనిధికి రు 200/-లు పంపించారు.

నిడదవోలు తాలూకాలో వసూళ్లు

నిడదవోలు, ఫిబ్రవరి 28: పెట్టిపోట శక్తిపాలెం బందమూరు, గ్రామములలో స్వయంసేవక సంఘంవారు, రాయలసీమ క్షామనివారణ నిధికి రు 116/- లు వసూలు చేసి ఆర్. యస్. యస్ విజయవాడశాఖకు పంపారు యింకనూ నవాబ్‌పాలెం, కోపాలు, మూరంపల్లి, దువ్వ, ఆరుగొలను ప్రతిపాడు గ్రామస్థులు, మందమూరు స్వయంసేవకుల సహాయంతో ధనధాన్యరూపముగ విరాళములు పోగుచేయుచున్నారు

నిడదవోలు రాయలసీమ క్షామనివారణ పక్షపంఘంవారు యిప్పటివరకు వసూలు చేసినవిరాళముల మొత్తం వెయ్యిరూపాయలు జిల్లా ఆయిక్య సంఘాధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావుగార్కి, యిచ్చారు.

నిడదవోలు మహిళాసంఘం విరాళం

నిడదవోలు ఏప్రిల్ 28: స్థానిక మహిళా సంఘంవారు రాయలసీమ క్షామబాధితులకు చోడవంబలికాచిలోసి నిమిత్తం రాజమండ్రి గౌతమీ వస్త్రాలయ్యా సంఘం వారికి శ్రీమతి నందమ్మగారి ద్వారా మహిళా సంఘాధ్యక్షురాలు శ్రీమతి వర్ల సుశీలాంబగారు రు 30/- లు విరాళము ఇచ్చారు.

గన్నవరం బస్సు కార్మికుల సహాయం

శ్రీప్రకాశ్ బస్సు కాంటాక్టర్ల డబ్బాలద్వారా రాశివసూలుచేసి శ్రీ హనుమాన్ జంక్షను యందలజ కాంగ్రెసు సంఘంద్వారా 42 రి 6, గన్నవరం తాలూకా క్షామనిధి సేకరణ కమిటీకి పంపించారు.

తూ. గోదావరిజిల్లాలో క్షామనిధి సేకరణ

కళావెంకట్రావుగారి పర్యటన

రాజమండ్రి, ఏప్రిల్ 28 శ్రీ కళావెంకటరావుగారు రాయలసీమ క్షామబాధితుల సహాయార్థ క్షామనిధి సేకరణకై యీ 25వ తేదీన యిక్కడకు వచ్చారు శ్రీ జీవన్ రామ మోహనరావుగారి అతిథిగా వున్నారు సాయంత్రము అమలాపురం వెళ్ళారు. రాజంపేట - రాయచోటి - బద్వేలు - పీలేరు - కదిరి - తాడిపత్రి మండి కొట్కూరు - కోయిలకుంట్ల - మార్కాపురం - కంభం తాలూకాలలో క్షామపరిస్థితులేలా ఉన్నదీ ప్రభుత్వమువారు యేర్పాటు చేసిన సహాయ కార్యక్రమ కేంద్రములూ వివిధ సంఘముల చే యేర్పాటు చేయబడిన సహాయ సంస్థలూ ఎట్లు ఒకరికొకరు సహకరిస్తూ బాధితులకు సేవ చేస్తూ వున్నదీ చెప్పారు మిలిటరీ యింజనిరింగు దళము రాపులను లోతుకు యంత్రి సహాయమున త్రివ్వి నుంచినీటి కొలతిను ఎట్లు త్వరితగతిని వారిస్తున్నదీ వివరించారు. స్వ వి

తెనాలితాలూకా రామకృష్ణ మిషన్ వసూళ్లు

తెనాలి, ఏప్రిల్ 28 గుంటూరు జిల్లానుండి ధాన్యం గడ్డి వసూళ్లు రవాణా చేయుటకు గాను శ్రీ రామకృష్ణ మిషనువారిచే నియమింపబడిన పిలకా శ్రీకృష్ణమూర్తిగారు రాయలసీమ క్షామ నివారణకై ఈక్రింది గ్రామములో విరాళాలు వసూలుచేశారు నుబ్బూరు గ్రామస్థులు 20 బస్తాల ధాన్యం 10 బళ్లగడ్డి రు 250 రొఖ్కం, పెరవలి గ్రామస్థులు 5 బస్తాల నియ్యం కేపల్లి తాలూకా గూడవల్లి గ్రామ హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు 50 బస్తాల ధాన్యం ప్రోగుచేసి సమర్పించారు. గుంటూరు జిలాలో ప్రోగుచేయబడిన ధాన్యం గడ్డివగైరాలు తెనాలికి చేర్చి తెనాలినుండి కరువు ప్రాంతాలకు పంపుటకు ఏర్పాటుచేయబడినవి. (స్వ వి.)

గుంటూరుజిల్లా కోఆపరేటివ్ బ్యాంకు విరాళం

తెనాలి, ఏప్రిల్ 30: గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకువారు, మొన్న మధ్యాహ్నం తెనాలిలో జరిగిన సర్వసభ్య సమావేశమందు రాయలసీమ క్షామనివారణ నిధికి ప్రజల్ కాంగ్రెసు క్షామనివారణకమిటీ ద్వారా 500/-లు విరాళ మిచ్చుటకు అంగీకరించారు

అనంతపురం జిల్లాబోర్డు విరాళము

అనంతపురం, ఏప్రిల్ 29. అనంతపురం జిల్లాబోర్డు వారు నిన్న సాయంకాలం శ్రీ వేమారెడ్డి యం ఎల్ ఏ గారి అధ్యక్షతన జరిగిన సమావేశములో రాయలసీమ క్షామ నివారణ సంఘమువకు వెయ్యిరూపాయల విరాళ మిచ్చుటకు తీర్మానించారు.

జిల్లాలో ఏర్పడియుండు క్షామతీవ్రత గమనించి పంచాయతీలలో బాహాటముగ సత్తి వసూలు తాత్కాలికముగ నిలుపుదల చేయుటకు ఉత్తర్వు చేయవలెనని క్షామ ప్రాంతములలో మరికొన్ని నివారణ కేంద్రములు స్థాపించవలెనని ప్రభుత్వమును కోరు చూ తీర్మానించారు

పెద్దపూడులో ఒక మాధ్యమిక పాఠశాల స్థాపించుటకును, ఫీర్కా కొకటి చొప్పున 48 కొత్త ప్రాథమిక పాఠశాల లేర్పరచుటకును అంగీకరింపబడెను

ఫీర్కా కొకటి చొప్పున 48 జాన్ రిజర్వుడు సీట్లుగా తిరకల్లు, హేమావతి, హిందూపురం, ఉరవకొండ ఫీర్కాలకు చెరియొక స్థానము చొప్పున స్త్రీలకు ప్రత్యేకించుటకును, ఎల్లనూరు, కుందుర్తి, శింగనమల మొదలగు ఫీర్కాలకు షెడ్యూల్డు తెగల స్థానములు రిజర్వు చేయవలెనని ప్రభుత్వమునకు సూచించారు స్వ వి.

అనంతపురంజిల్లా హోల్ సేలు స్టోర్సు విరాళము

అనంతపురం, ఏప్రిల్ 29: అనంతపురంజిల్లా కో ఆపరేటివ్ హోల్ సేలు స్టోర్సు డైరెక్టర్ల సమావేశము 27 వ తేదీ జరిగినది. కామన్ గుడ్ ఫండునుండి మద్రాసు రాష్ట్ర క్షామనివారణ కమిటీకి 1880 రూ ల బకాయిన్ను 750 రు ల వెలగల గుడ్డల విరాళము గానిచ్చుటకు ధార్వులను అనంతపురంజిల్లా వాసులకు విని యోగింపవలెనని కోరబడెను. సమావేశమునకు త్రియం. మల్లిరెడ్డిగారు అధ్యక్షతి వహించారు.

నంబూరు గ్రామంలో 100 బస్తాల ధాన్యం వసూలు

మంగళగిరి, ఏప్రిల్ 28 ఈ పట్టణములో అనేక మంది ప్రముఖులు, కర్తలు ఆర్ యస్ యస్ బాణుచేసేది పంపూలవారు రాయలసీమ కరువునిధికి చందాలువసూలు చేసి పంపుచున్నారు నంబూరులో దాదాపు 100 బస్తాల ధాన్యము వసూలు చేసినట్లు తెలియవచ్చినది యిచ్చట ఒక బాటకం వేయించి వచ్చిన ఆదాయము రాయలసీమ కరువు నిధికి పంపు ఏర్పాటుచేయుచున్నారు

రాయలసీమ క్షామనివారణకు మలబారు సహాయం

కాలికట్, ఏప్రిల్ 30: కాలికట్ పౌరులు ఏప్రిల్ 28 వ మలబార్ జిల్లా కలెక్టరు అధ్యక్షతన క్రింద బహిరంగపరిచి జరిగిన రాయలసీమ క్షామ నివారణకు తోడ్పడడానికై ఒక సంఘం ఏర్పరిచారు ఆ సంఘానికి జిల్లా కలెక్టరు అధ్యక్షులుగాను, డిప్యూటీ కలెక్టరు కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

శ్రోత్రియం గ్రామాల్లో క్షామపీడితులకు సహాయం

కడప, ఏప్రిల్ 27: రాయచోటి తాలూకా క్షామనివారణ సంఘాధ్యక్షుడు డాక్టరు ఆర్ తిప్పారెడ్డి, ఆ సంఘపక్షుడు, టి చంద్రశేఖరరెడ్డి గారలు పంయుక్తంగా ఒక ప్రకటన చేసూ, రాయచోటి తాలూకాలో శ్రోత్రియంగ్రామాలకు, ప్రభుత్వం క్షామనివారణ సహాయమేమీ చేయడం లేదని విమర్శించారు

"ఈ గ్రామాలు యింతవరకూ పర్వకాలేదన్న పెపంతో, రైతులకు ప్రభుత్వం ఋణములు, బావులకు పన్నీలు మొదలగు పదుపాయాలేమీ కల్పించడం లేదు చెడిపోయినపొగు జలధారలను సూడా మరమ్మతు చేయించడం లేదు. శ్రోత్రియం రైతులపట్ల ప్రభుత్వం యీ విధమైన పక్షపాతం చూపడం తగదు ప్రభుత్వం క్షామనివారణ సహాయం వెంట నే చేయకపోతే, పరిస్థితి విషమించిపోతుంది అప్పుడు సహాయం చేసినా నిరుపయోగమే అవుతుంది" అని వీరు ప్రకటనలో హెచ్చరిస్తున్నారు

కంచాలమ్మగండి ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించాలని, సూడా వీరు సూచిస్తున్నారు.

కర్నూలులో యువకులకృషి

రాయలసీమ క్షామనివారణ నిధికై చందాల ప్రోగుచేయుటకు కర్నూలు పట్టణములో న్యాయవాది శ్రీ ఆర్ సీ సుబ్బయ్యగారి అధ్యక్షతనున యేర్పాటుచేయబడిన కమిటీలో నియమకులు చాల ఉత్సాహముగా పని చేస్తున్నారు ప్రతి వారూ టపాలలో హుండీ పెట్టియున్నారు పట్టణములో ప్రతివాడుకు ముగ్గురు, నలుగురు వర్కర్లు కలిసి తిరుగుతూ చందాలు ప్రోగుచేస్తున్నారు. యింతవరకు బంగారు బండి పనివారలసంఘం రు 60/-, గుడ్డల వ్యాపారస్థులు రు 280/-, హుండీలనుండి రానివస్తువులు రు 280/- హుండీలనుండి రు. 180/-లు విరాళమిచ్చారు యింతకు పూర్వం ప్రోగు చేయబడిన సొమ్ము రు. 527/-లు, అంతాకలిపి యింతవరకు మొత్తం 1277/-. వీరు యింతకుముందు చేసిన యేర్పాటులు ప్రకారం నీరూ ప్రదర్శనాలు, బస్సు యాత్రలు నడుపుకుండే వసూళ్లు యింకనుచేయ లేదు నీరూ పటాకులు యస్ టి రామారావు, జి వరలక్ష్మి బృందగానము వారు అందరికంటే ముందుగా వారి అన్ని యేర్పాట్లు చేసుకొన్నారు వారికి రామని ప్రాయకయే పత్రికలద్వారా యిక్కడి పట్టణ ప్రదర్శనాలు యిచ్చుటకు వీలవౌనని తెలిపినందుకు సభ్యులు చాలమంది నిరుత్సాహులైరి, తాము వసూలుచేసిన ద్రవ్యమును శ్రీరామకృష్ణ మిషన్ వారికి పంపనున్నట్లు తెలియుచున్నది. అయితే యింకా ఒక నికరమైన నిర్ణయ మేమీ చేయలేదు.

మార్కాపురం తాలూకా క్షామనివారణ కమిటీ

మార్కాపురం పట్టణ ప్రముఖులు జిల్లా క్షామనివారణసంఘ అధ్యక్షుల సదరు సంఘాధ్యక్షులైన పి. ఎం. మహబూబ్‌బేగ్ అధ్యక్షతన సమావేశమై యీ దినుల 11 మందిని తాలూకాక్షామ నివారణకమిటీ కార్యవర్గమునకు ఎన్నుకొన్నారు. అధ్యక్షులు: జంకి రామిరెడ్డి, ఉపాధ్యక్షులు మంగలూరి కోటయ్యచౌదరి, ప్రధాన కార్యదర్శి జహబ్ ఎం, ఎ బేగ సహాయ కార్యదర్శి ఎస్ తిమ్మారెడ్డి, మిగతా సభ్యులు డా॥ యస్. వెంకటేశ్వర్లు, తురగా రామచంద్రరావు, ఎరుపు వెంచిరెడ్డి, కె పత్యిజారాయణ, అన్నపురెడ్డి బాలకోటిరెడ్డి, మోటకట్ల చిన్నపరపిరెడ్డి, ఎ. పి రారెడ్డిగారలు వివిధపంచాయితీబోర్డు అధ్యక్షులు జిల్లాబోర్డు సభ్యులు జిల్లా కాంగ్రెసు సంఘసభ్యులు, తాలూకాలో తదితర ప్రముఖులు మొత్తం 150 మంది యీ కమిటీ సభ్యులుగా చేర్చబడినారు. (ఓ. వి.)

హోస్పేట మున్సిపల్ కమీషనర్ ఇంట చోరీ

హోస్పేట, ఏప్రిల్ 25 స్థానిక మున్సిపల్ కమీషనర్ గారి యింట మొన్న రాత్రి 650 రూ. రొఖ్కం, రూపాయి జరీల బంగారు గాజులు పోయినవి ఇంటిలోగల వెండి వస్తువులు, పట్టుబట్టలు పోలేదు. ఆబాటి రాత్రి కమీషనర్ గారు సకుటుంబముగా సినీమాకు వెళ్ళిన సమయంలో యీ దొంగతనం జరిగినది. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

భూదానం

పెద్దకుర్తిలాలూకా కాపనంగ్రామంలోని మల్లాది సూర్యనారాయణగారు, రాజకీయ అధికారులనిరసించి యిచ్చిన యి. 4 87 సెంట్లు పల్లం భూమిని, శ్రీ వినోబాభావేజీగారి భూదాన యజ్ఞానికి సమర్పించితిమని ప్రకటించుచున్నారు.

పేదల 2, 3 పొట్లు కైలంకుపల్లి పక్కన ప్రజాపక్షమేసిన కాంగ్రెసు కార్యకర్త. దరిమిలా ప్రజాపార్టీలో చేరారు (స్వ వి)

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press. No. 7 Thambu Chetty Street, Madras.

క్షామ ప్రాంతాలకు 327 బ. ధాన్యం బియ్యం రవాణా

రాయలసీమ క్షామనివారణకు రాష్ట్ర ఐక్యసంఘకృషి

ఇతోధికవిరాళాలకు విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 28 రాష్ట్ర ఐక్య క్షామనివారణసంఘ కార్యవర్గ సమావేశం నిన్న సాయంకాలం టి వి ఎస్ చలపతిరావుగారి అధ్యక్షతన సంఘ కార్యాలయములో జరిగింది

రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ వై. వి కృష్ణారావుగారు గుడివాడనుండి 96 బస్తాల ధాన్యం, 6 బస్తాలబియ్యం చిత్తూరుజిల్లా క్షామనివారణ కమిటీ నూనవమేరకు ప్రాయల్పాడు తాలూకా పీలేరునకు పంపబడ్డాయని, వీటిలో ఆ తాలూకా కదిరి, రాయలచెరువు ఫీర్కా, పరిసరగ్రామములో ఉచితి భోజనాల కేంద్రములకు యేర్పాటు చేయాలి. కొద్దిపనులు బాలసముద్రం తుమ్మల కొద్దుపల్లిలో 1200 మంది కొత్తి కోటపల్లి కాల్వ కొడుపల్లిలో 500 మంది, కదిరి బ్రాహ్మణపల్లె కొద్దుపల్లిలో 1800 మంది, కొళిపముద్రం వంకరకుంట కొద్దుపల్లిలో 550 మంది, మిగతాపనులో 800 మందికూలీలు పని చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ పనికేంద్రాలలో, అర్హులైన వీధిస్త్రీలకు 70 చీరలుపంచి పెటబడినవి.

ఈ కొద్దుపనులన్నీ యీ నెలాఖరులో పూర్తిఅవుతాయి వేలాదికూలి జనం పనిలోలోపలకి వస్తున్నది. కాబట్టి, కొత్తగా యీ 18 కొద్దుపనులు ప్రారంభించాలి.

తలుపుల నుండి గంజివారిపల్లెకు, పెద్దన్నవారిపల్లెనుండి కోటకనుపు నుండా కాయచోటికి కొండకు, కదిరినుండి కొండమనయాని పాలెంమీదుగా పల్లమూడాకు గండ్లు పెంటనుంచి మూలపూడి పల్లెకు, కల్లశానుండి ఎలమంచిలి, చీకటిమానిపల్లెనుండి బొంతిలపల్లిమీదుగా గుర్రంబాలుకు, మార్లపల్లి పద్దుమ్మలపాలసముద్రం కొండకు కలిపేట్ల తిప్పకలుకొద్దు, కుమ్మంపల్లెనుంచి గొర్తిపల్లిదరకు ముక్కపురంనుంచి పెనుగొండి తాలూకా కృష్ణాపురం దరకూ, పల్లపెద్దనుండి ఉన్నవాయి దరకూ, పల్లపెల్లపల్లెనుంచి పోంతిల పెద్దవరకూ పుంట్లపల్లెనుంచి నీరుపుంట పల్లిదరకూ కొద్దులు చేయించాలి.

పూలీలకు పని మట్టుకు కొరతిగా ఉన్నట్లు కూడ తెలియవచ్చింది కొండకమర్ల, పల్లపూడి పెందలసుకొట్ల పనిముట్లు కొరతివల్ల అనేకమందికూలీలు పనిలేక వల్లి పొలసనిరచ్చిందట 10 వేల పనిముట్లు యిప్పించినటయితే కూలీల సంఖ్య పెరుగుతుంది, కాబట్టి ప్రభుత్వం ఆ ప్రకారం చేయాలి.

నీటిఎద్దడి: అన్ని గ్రామాలలో నీటికి ఎద్దడిగా వుంది ఏకారణాలవల్ల పైకి చేరం, కూలీలు లోతుగా త్రవ్వ పని చుడుకుగా సాగడంలేదు ధనియాన్ చెర్వు ఫీర్కా గ్రామాలకు రెండు లారీలమీద నీరు సరఫరా చేయబడుతూంది తిరకాల పల్లచెర్వు, పంకర కుంట మొదలైన గ్రామాలలో, మిలిటరీవారితప్ప మరెవరూ బావులను లోతుచేయడానికి వీలేనిస్థితిలో ఉన్నాయి కాబట్టి, మంచినీటికి తప్పకోగ పక్షి బావులన్నింటిని ప్రభుత్వం త్వరిగా లోతు త్రవ్వించాలని మా విజ్ఞప్తి

ఇరిగేషన్ పనులు చాలా మందికొడిగా సాగుతున్నది అదనంగా కొంత కొంతకాలిక పెట్టుబడిని నియోగించి, ఇరిగేషన్ పనులు త్వరగా జరిగేందుకు ప్రభుత్వం శ్రద్ధవహించాలి 51 చెర్వుల తాలూకు మరమ్మతుపనులు యింకా ప్రారంభించలేదు, వెంట నే ప్రారంభించాలి

జీవనభృతి ఋణాలు: ఈ ఋణదరఖాస్తులు త్వరగా మంజూరు కావడంలేదనీ, 2, 3 వెలలక్షలకు పెట్టిన దరఖాస్తులుకూడా అలాగే పడిఉన్నవని తాలూకా అంతటా వినవచ్చింది.

కొన్ని గ్రామాలలో గ్రామాధికారులు ఋణ దరఖాస్తులకోసం వచ్చే వాళ్లను దరఖాస్తులు పెట్టిన ప్రయోజనం ఉండదని విరుత్సాహపరుస్తున్నారు దుస్థితిలోఉండి అవసరంకొద్దీ అప్పు కోసం దరఖాస్తులు పెటుకొన్న బీద రైతులు, గ్రామాధికారులచుట్టూ, రెవిన్యూఅధికారుల చుట్టూ కాళ్లరిగిపోయేట్ట తిరుగుతున్నారు కృతార్థులుమాత్రం ఫలితం మేమీ కల్పించడంలేదు ఈ దరఖాస్తులను మంజూరుచేయడంలో యింకా ఆలస్యంజరిగితే, బీద రైతులు వారి యిబ్బందులపాలవడం, రైతులోకంలో తీవ్ర అసంతృప్తిపెలరేగడం తప్పనిసరైతే కొంత ప్రత్యేక కేటాయింపు దని వినియోగించి, వారికు తీవ్రగా త్వరగా సహాయచేసి, ఋణాలు త్వరగా రైతులకు లభించేట్లు చేయాలి

తక్కావి ఋణాలు: ఈ తాలూకాలో చాలాదరకు వ్యవసాయం బావులక్రింద జరుగుతుంది వర్షాలులేక బావులన్నీ ఎండిపోయినవి ఇరిగేషన్ బావులను లోతుచేసుకోవడానికి రైతులకి దిక్కు లేదు. కాబట్టి బావులను లోతుచేసుకోవడానికి తక్కావి ఋణాలు త్వరగా మంజూరు చేయాలి

అన్ని ఫీర్కా కేంద్రాలకు గడ్డి తగినంగా సప్లయిచేయాలి.

కదిరి తాలూకాలో క్షామనివారణ పనులు

మందకొడిగా సాగుతున్నవని జిల్లాబోర్డుఅధ్యక్షుని ప్రకటన

అనంతపురం, ఏప్రిల్ 29: అనంతపురం జిల్లాబోర్డు అధ్యక్షుడు జిల్లా క్షామనివారణ సంఘాధ్యక్షుడునగు కె వి వేమారెడ్డి, జిల్లా క్షామనివారణ సంఘ కార్యదర్శి ఎస్ ఆదినారాయణ గారలు, ఈనెల 22 వ తేదీనుండి కాలువలో జలపాటు కదిరితాలూకా ధనియాకోట్టాయి, తిరకాల, పల్లమూడి ఫీర్కా గ్రామాలలో పర్యటించి, అచటి క్షామనివారణపనులను పరిశీలించి, స్థితిగతులనుగురించి ఇలా తెలియజేస్తున్నారు.

ఆకదిరితాలూకాలో ఇప్పటికే 110 గంజికేంద్రాలను పెట్టి గంజి పంపిణీకి అవసరమైన యేర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి మా ధన్యవాదాలు అయితే ఈ గంజికేంద్రాలలో మైలోవాడుతున్నారు ఈ తాలూకాప్రజలకు మైలోతికి అలవాటు లేదు కొట్టి రాగిగంజిపోయిస్తూ, వీరైనంతిత్వరలో అన్నంపెటేంచే యేర్పాటు చేయాలి.

కొద్దుపనులు బాలసముద్రం తుమ్మల కొద్దుపల్లిలో 1200 మంది కొత్తి కోటపల్లి కాల్వ కొడుపల్లిలో 500 మంది, కదిరి బ్రాహ్మణపల్లె కొద్దుపల్లిలో 1800 మంది, కొళిపముద్రం వంకరకుంట కొద్దుపల్లిలో 550 మంది, మిగతాపనులో 800 మందికూలీలు పని చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ పనికేంద్రాలలో, అర్హులైన వీధిస్త్రీలకు 70 చీరలుపంచి పెటబడినవి.

ఈ కొద్దుపనులన్నీ యీ నెలాఖరులో పూర్తిఅవుతాయి వేలాదికూలి జనం పనిలోలోపలకి వస్తున్నది. కాబట్టి, కొత్తగా యీ 18 కొద్దుపనులు ప్రారంభించాలి.

తలుపుల నుండి గంజివారిపల్లెకు, పెద్దన్నవారిపల్లెనుండి కోటకనుపు నుండా కాయచోటికి కొండకు, కదిరినుండి కొండమనయాని పాలెంమీదుగా పల్లమూడాకు గండ్లు పెంటనుంచి మూలపూడి పల్లెకు, కల్లశానుండి ఎలమంచిలి, చీకటిమానిపల్లెనుండి బొంతిలపల్లిమీదుగా గుర్రంబాలుకు, మార్లపల్లి పద్దుమ్మలపాలసముద్రం కొండకు కలిపేట్ల తిప్పకలుకొద్దు, కుమ్మంపల్లెనుంచి గొర్తిపల్లిదరకు ముక్కపురంనుంచి పెనుగొండి తాలూకా కృష్ణాపురం దరకూ, పల్లపెద్దనుండి ఉన్నవాయి దరకూ, పల్లపెల్లపల్లెనుంచి పోంతిల పెద్దవరకూ పుంట్లపల్లెనుంచి నీరుపుంట పల్లిదరకూ కొద్దులు చేయించాలి.

కూలీలకు పని మట్టుకు కొరతిగా ఉన్నట్లు కూడ తెలియవచ్చింది కొండకమర్ల, పల్లపూడి పెందలసుకొట్ల పనిముట్లు కొరతివల్ల అనేకమందికూలీలు పనిలేక వల్లి పొలసనిరచ్చిందట 10 వేల పనిముట్లు యిప్పించినటయితే కూలీల సంఖ్య పెరుగుతుంది, కాబట్టి ప్రభుత్వం ఆ ప్రకారం చేయాలి.

నీటిఎద్దడి: అన్ని గ్రామాలలో నీటికి ఎద్దడిగా వుంది ఏకారణాలవల్ల పైకి చేరం, కూలీలు లోతుగా త్రవ్వ పని చుడుకుగా సాగడంలేదు ధనియాన్ చెర్వు ఫీర్కా గ్రామాలకు రెండు లారీలమీద నీరు సరఫరా చేయబడుతూంది తిరకాల పల్లచెర్వు, పంకర కుంట మొదలైన గ్రామాలలో, మిలిటరీవారితప్ప మరెవరూ బావులను లోతుచేయడానికి వీలేనిస్థితిలో ఉన్నాయి కాబట్టి, మంచినీటికి తప్పకోగ పక్షి బావులన్నింటిని ప్రభుత్వం త్వరిగా లోతు త్రవ్వించాలని మా విజ్ఞప్తి

ఇరిగేషన్ పనులు చాలా మందికొడిగా సాగుతున్నది అదనంగా కొంత కొంతకాలిక పెట్టుబడిని నియోగించి, ఇరిగేషన్ పనులు త్వరగా జరిగేందుకు ప్రభుత్వం శ్రద్ధవహించాలి 51 చెర్వుల తాలూకు మరమ్మతుపనులు యింకా ప్రారంభించలేదు, వెంట నే ప్రారంభించాలి

జీవనభృతి ఋణాలు: ఈ ఋణదరఖాస్తులు త్వరగా మంజూరు కావడంలేదనీ, 2, 3 వెలలక్షలకు పెట్టిన దరఖాస్తులుకూడా అలాగే పడిఉన్నవని తాలూకా అంతటా వినవచ్చింది.

కొన్ని గ్రామాలలో గ్రామాధికారులు ఋణ దరఖాస్తులకోసం వచ్చే వాళ్లను దరఖాస్తులు పెట్టిన ప్రయోజనం ఉండదని విరుత్సాహపరుస్తున్నారు దుస్థితిలోఉండి అవసరంకొద్దీ అప్పు కోసం దరఖాస్తులు పెటుకొన్న బీద రైతులు, గ్రామాధికారులచుట్టూ, రెవిన్యూఅధికారుల చుట్టూ కాళ్లరిగిపోయేట్ట తిరుగుతున్నారు కృతార్థులుమాత్రం ఫలితం మేమీ కల్పించడంలేదు ఈ దరఖాస్తులను మంజూరుచేయడంలో యింకా ఆలస్యంజరిగితే, బీద రైతులు వారి యిబ్బందులపాలవడం, రైతులోకంలో తీవ్ర అసంతృప్తిపెలరేగడం తప్పనిసరైతే కొంత ప్రత్యేక కేటాయింపు దని వినియోగించి, వారికు తీవ్రగా త్వరగా రైతులకు లభించేట్లు చేయాలి

తక్కావి ఋణాలు: ఈ తాలూకాలో చాలాదరకు వ్యవసాయం బావులక్రింద జరుగుతుంది వర్షాలులేక బావులన్నీ ఎండిపోయినవి ఇరిగేషన్ బావులను లోతుచేసుకోవడానికి రైతులకి దిక్కు లేదు. కాబట్టి బావులను లోతుచేసుకోవడానికి తక్కావి ఋణాలు త్వరగా మంజూరు చేయాలి

అన్ని ఫీర్కా కేంద్రాలకు గడ్డి తగినంగా సప్లయిచేయాలి.

బందరులో వరలక్ష్మి రామారావుగారల వసూళ్లు

రాయలసీమ క్షామనిధికి రూ. 4600 పైచిలుకు వసూలు

బందరు, ఏప్రిల్ 28. సినీనటులు శ్రీ యస్ టి రామారావు, శ్రీ మతి జి వరలక్ష్మి విన్న పాయంకాలము మిలర్వాహాలులో 2 టాకీకలు ప్రదర్శించారు ఈ టాకీకలకు అమ్మిన టికెట్లు, హాలులో పైయిద్దకు యాచించి ప్రోగుచేసిన ధనము మొత్తం రూ 8717-18-0 కాని నటకులు ప్రదర్శనమునకు పూర్వమే పట్టాలములో తిరుగగా 976/- లు విరాళములు వసూలైనవి విరాళాల వివరాలు శ్రీ కిట పర్తి రాజాగారు రూ 250/-, కృష్ణకిశోర టాకీస్ రూ. 116/-, కొల్లి కోటేశ్వరరావుగారు రూ 116/-, పి కోటవీరయ్యగారు రూ 116/-, డాక్టరు మిస్ కమలా బసయ్యగారు రూ 116/-, పాలెపల్లి వరలక్ష్మమ్మగారు పాలెపల్లి పాండుబ్బయ్యగారి జ్ఞాపకార్థం రూ 111/-, శ్రీయుతులు వైసురుబాధ ప్రసాద్ గారు రూ 58/-, తాడేపల్లి హనుమగ్రీవరావుగారు రూ. 58/-, పి మంజప్పగారు రూ. 25/-, ఏ. యస్. రావుగారు రూ 10/-, బందరులో నటకులు వసూలు మొత్తం రూ 4693-18-0 ఈ ప్రదర్శనములు జిల్లాకలెక్టరు శ్రీ ఎ కృష్ణస్వామిగారి సమక్షమున జరిగినది (స్వ వి)

క్షామప్రాంతాలలో రోగస్తులకు ఉచితవైద్య సహాయం

విశాలాంధ్రమహాసభ కార్యదర్శి డా॥ ప్రకాశచంద్ర కపిధి గారి లా ప్రాస్తున్నారు.

"రాయలసీమ, నెల్లూరు, గుంటూరు జిల్లాల క్షామప్రాంతాల్లో ప్రజలు అనేకరకములవ్యాధుల పాల్పడి కష్టపడుచున్నారని, అందుకుగాను లోగడ రాయలసీమ క్షామపరిస్థితులు సహాయపడినట్లుగా నే-యిప్పుడుకూడా సహాయపడవలసినదని కోరుచూ ఆ జిల్లాలు జాబులు వ్రాయుచున్నారు వారికోరికను పాటించదలచినాము కనుక క్షామప్రాంతాల్లో-విరేచనాలు నీళ్ళ విరేచనములు, రక్తవిరేచనములు, రక్తహీనత, కోళ్ళ (నీరుచూపుట) మున్నగు వ్యాధుల పాల్పడిన ప్రజలకు ఉచిత ఔషధ సహాయము చేయ నిశ్చయించాము క్రిందటి పాంథుక సేవకులు కావల్సిన ఔషధములు సహాయము తెల్పిన ఉచితముగా న